అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 258 | 30-10-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## అధికారులు
# అప్రమత్తంగా ఉండండి...

- ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్లు ఆయా బృందాలకు దిశానిర్దేశం చేయాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సరక్షిత ప్రాంతాలకు తరలించాలి
- ప్రజల నుంచి వచ్చే వినతులపై అధికారులు స్పందించాలి
- మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురు స్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరిం చింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ
# మైనార్టీ పాచిక



2లో..

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ
- మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి
- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.



2లో..

# మొంథా తుఫాన్ ప్రభావం

- హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

## రఫేల్ యుద్ధ విమానంలో
# విహరించిన రాష్ట్రపతి

రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్

2లో..



# ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య




హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి : స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు
# మరో ముప్పు

ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ
ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక



4లో..



2

# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
బిహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

## 8వ వేతన సవరణ సంఘంతో
# గొప్ప నిర్ణయం

కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం

2లో..



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు.



# కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి

పేజీ 4లో

కారు కొనద్దని ఎవరికైనా చెప్పగలమా
టన్నెల్ ప్రాజెక్ట్ పై డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్య
దాంతో సమస్య పరిష్కారం కాదన్న బిజెపి ఎంపి తేజస్వి

## అవసరమైతే తప్ప
# బయటకు రావద్దు



- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు
- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు.

వార్త 4లో

# కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ

### మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి

### 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం

### గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం

### సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినెట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్





అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

# మొంథా తుఫాన్ ప్రభావం

### హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది., ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమ్జర్గ÷న్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



# అధికారులు అప్రమత్తంగా ఉండండి...

### ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్లు ఆయా బృందాలకు దిశానిర్దేశం చేయాలి

### లోతట్టు ప్రాంతాల ప్రజలను సరక్షిత ప్రాంతాలకు తరలించాలి

### ప్రజల నుంచి వచ్చే వినతులపై అధికారులు స్పందించాలి

### మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**





మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురు స్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

### రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**





రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్దాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

### తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు

### బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

**పట్నా, అక్షరకలం ప్రతినిధి**

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.



# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

### కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.



# వరి రైతులను నిండా ముంచేసిన తుఫాన్

### పంటపై ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి

### ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్న రైతులు

**విజయవాడ,**

మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేప్లలె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. వరుసగా వర్షం కురుస్తుంధంతో పంటపై రైతులు ఆశ వదిలేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కళ్ల ముందే పంట నాశనం అవుతుండడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటినట్టు వాపోతున్నారు. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మంథా తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. నదీ పరీవాహక ప్రాంతాలలో పూర్తి జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అన్నారు. పునరావాస కేంద్రాలు, కొండచరియలు విరిగిపడే ప్రాంతాలలో జాగ్రత్తలు తీసుకుంటున్నా మన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, బుడమేరు ప్రస్తుతం కంట్రోల్లో ఉందని జిల్లా కలెక్టర్ లక్ష్మీ చెప్పారు. 'మొంథా' తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో గుంటూరు జల్లా రైతులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేప్లలె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. ప్రభుత్వం తమని ఆదుకోవాలని కోరుతున్నారు.

# తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో నిత్యావసరాల పంపిణీ


### ముందస్తు చర్యలతో నష్టాన్ని తగ్గించగలిగాం

### ఇదే పద్దతిలో నష్టాన్ని అంచనా వేసి ముందుకు సాగాలి

### మంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్

**అమరావతి,**

తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యావసర సరకులు అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్లు, అధికారులు, మంత్రులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. తుపాను నష్టం అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని సూచించారు. వరద



ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు, మంత్రులకు సూచనలు చేశారు. సమర్థంగా వ్యవహరించి నష్ట నివారణ చర్యలు చేపట్టాం. సీఎం నుంచి సచివాలయం సిబ్బంది వరకు అందరం టీమ్‌గా పనిచేశాం. కష్టకాలంలో బాధితుల కోసం పనిచేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు. మరో రెండు రోజులు ఇలానే పనిచేస్తే.. మరింత ఊరట ఇవ్వగలం. మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలన్నారు. ప్రభుత్వం ఏం చేసిందో చెబుతూ సమస్యలు ఉంటే అడిగి తెలుసుకోవాలి. వివిధ విభాగాల్లో నష్టం అంచనా వేసి కేంద్రానికి నివేదిక అందించాలి. తుపానును నివారించలేం.. ముందు జాగ్రత్తలతో చాలా వరకు నష్టాన్ని నివారించగలిగాం. కలెక్టర్లు, అధికారులు రియల్ టైమ్ సమాచారం తెప్పించుకున్నారు. ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది బాగా పనిచేశారు. చెట్లు కూలినా, విద్యుత్ తీగలు తెగిపడినా యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపాలిటీల్లో డ్రెయిన్ల శుభ్రం వల్ల ముంపుబారిన పడకుండా చేశాం. దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 10 వేల మందిని అందుబాటులో ఉంచాం. ఇవాళ మధ్యాహ్నానికి సాధారణ స్థితి ఏర్పడుతుంది. తుపాను కారణంగా ఇద్దరు చనిపోయారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అందుబాటులో ఉంటే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది. మన చర్యలతో ప్రభుత్వంపై ప్రజలకు భరోసా పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇకపోతే మొంథా తుఫాన్ కారణంగా ఇళ్లు విడిచి పునరావాస కేంద్రాలకు చేరిన కుటుంబాలకు రూ.3 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మొంథా సైక్లోన్ స్పెషల్ స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్‌గా ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ మేరకు స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు

### ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలి

### కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటి సిఎం పవన్

**అమరావతి,**

మొంథా తుపాను ప్రభావంతో విరిగిపడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని ఏపీ డిప్యూటీ సీం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. మొంథా ప్రభావంపై క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలన్నారు. తుపాను బలహీనపడినా భారీ వర్షాలు ఉన్నందున ప్రజలను సురక్షిత ప్రదేశాల్లోనే ఉంచాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, వసతి కల్పించాలని స్పష్టం చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టాక పారిశుద్ధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈదురు గాలులు, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లాలో గుండ్లకమ్మ, నెల్లూరు జిల్లాలో



పెన్నా నది, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయిని.. ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

# విశాఖ తీరం వెంబడి

# ఈదురు గాలులు

### రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు



**విశాఖపట్టణం,**

మొంథా తుఫాన్ ప్రభావంతో విశాఖ తీరం వెంబడి ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. తుఫాన్ ప్రభావంతో విశాఖలో వర్షం మొదలైంది. మొంథా తుఫాను బలహీనపడి.. తీవ్ర అల్పపీడనంగా మారింది. రానున్న 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. తుఫాను ప్రభావం పూర్తిగా తొలిగేవరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.మొంథా తుఫాను ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో రెండు రోజులుగా భారీ





వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు అనకాపల్లిలో శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. జిల్లాకు భారీ వర్షాలు పడే సూచనలు చేయడంతో అనకాపల్లి నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లే 62 బస్సు సర్వీసులను ఆర్టీసీ అధికారులు రద్దు చేశారు. తుఫాన్ కారణంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు



నియోజకవర్గంలోని శివపురం, లింగాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. మొంథా తుఫాను ప్రభావంతో ఒంగోలు నగరంలో వెంకటేశ్వర కాలనీ ప్రాంతం నీట మునిగింది. కాలనీలోకి వెళ్లే రహదారులు మొత్తం జలమయం అయ్యాయి. తుఫాన్ ప్రభావం, పంట నష్టంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. అధికారులు తుఫాన్ ప్రభావిత



ప్రాంతాల్లో పునరావాసం, ఆహారం, మందులు సరఫరా చేస్తున్నారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగింపు పై త్వరితగతిన చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. భారీ వర్షాలు కొన్ని జిల్లాల్లో కురుస్తుండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. తుఫాన్ తీవ్రత, తాజా పరిస్థితులపై సీఎం చంద్రబాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడే అవకాశం ఉంది. మొంధా తుఫాను నేపథ్యంలో అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.మంగళవారం రాత్రి నుండి వర్షానికి తోడు బలమైన ఈదురు గాలులు వేయడంతో మండలంలో లబ్బర్తి, దూసరపాము, కింద్రరోడ్ వయ్యాడు తదితర ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కోరడంతో మండలంలో విద్యుత్తుకు 12గంటలుగా అంతరాయం ఏర్పడింది. రహదారికి అడ్డంగా కూలిన వృక్షాలను యుద్ధ ప్రాతిపతికన తొలగించాలనిస్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్,తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు, రాజవొమ్మంగి సీఐ గౌరీశంకర్,ఎస్సై శివకుమార్ ఆదేశించారు. మండలంలోని వనకరాయి గ్రామంలో పెద్ద చింతచెట్టు మేకలు కళ్ళంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక మేక మృతిచెందగా మిగతా ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. రాజవొమ్మంగి నుండి అడ్డతీగల వెళ్లే రహదారిలో కరెంట్ స్తంభాలపై చెట్లు కూడడంతో విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే పనిలో నిమగమయ్యారు. భారీ వర్షాలకు ఒట్టిగడ్డ, గింజర్తి, నెల్లిమెట్ల, మాతంగి లబ్బత్తి అనంతగిరి వాగులు పొంగి ప్రవహించడంతో అటుగా వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. పూర్తిగా వరదలు తగ్గేవరకు ప్రజలు రాకపోకలు సాగించరాదని అధికారులు ప్రజలను



కోరారు.మండలంలోని ప్రత్తి,వరి,పొగాకు పంటలు ఈదురు గాలులకు పలుచోట్ల నేలకోరిగాయి. ఈ నేపథ్యంలో రైతులు



ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు వాగులను అధికారులు పర్యవేక్షించి వాగులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదని సూచించారు. వాగుల వద్ద అధికారులు పహార కాశారు. రానున్న రెండు రోజులు తుఫాను ప్రభావంతో వర్షాలు ఎక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని,ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, వద్దులు చిన్నపిల్లలు గర్భిణీలు బాలింతలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ప్రజలు రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !

ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజాగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు.గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లదిమంది పాలసీదారులు, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది.

ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్లించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో




ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్సు అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదించాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

## వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు

## పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

## తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి

## అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి

## కారు కొనద్దని ఎవరికైనా చెప్పగలమా

## టన్నెల్ ప్రాజెక్ట్ పై డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్య

## దాంతో సమస్య పరిష్కారం కాదన్న బిజెపి ఎంపి తేజస్వి

బెంగళూరు, అక్షరకలం ప్రతినిధి

సొంతకారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వరంటూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ కాంగ్రెస్ నేత ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాటలను భాజపా ఎద్దేవా చేసింది. ఈ టన్నెల్ ప్రాజెక్టును రద్దు చేసి, మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ను విస్తరించాలని భాజపా ఎంపీ తేజస్వీసూర్య డీకేను కలిశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రజలు కార్లు కొనడం వెనక ఉన్న సామాజిక పరిస్థితి సూర్యకు అర్థం కాదని వ్యాఖ్యానించారు. మీరు సొంత వాహనంలో రాకుండా నేను ఆపగలనా..? ప్రజలు వారి కుటుంబాలతో కలిసి సొంతవాహనాల్లో వెళ్లడానికే మొగ్గుచూపుతారు. వారిని కార్లు వాడొద్దని చెప్పగలమా..? అంతగా అవసరం అనుకుంటే ప్రజా రవాణా వాడుకోమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేసుకోవచ్చు. అయితే దానిని ఎంతమంది వింటారో చూడాలి. కారులేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచిస్తున్న పరిస్థితి ఉందని శివకుమార్ మీడియాతో మాట్లాడారు. దీనిపై తేజస్వి స్పందిస్తూ.. బెంగళూరు ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి టన్నెల్ రోడ్ ప్రాజెక్టును తీసుకువచ్చారని ఇంతకాలం నేను అపార్థం చేసుకున్నాను. కానీ ఇది ఒక సామాజిక సమస్యను తీర్చడానికి ఉద్దేశించిందని డిప్యూటీ సీఎం స్పష్టత ఇచ్చారు. నేను ఎంత తెలివితక్కువగా ఆలోచించాను' అని డీకే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రితో భేటీ సందర్భంగా టన్నెల్ రోడ్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయాన్ని, ప్రజారవాణాకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రతిపాదనలు చేశానని వెల్లడించారు. అయితే వాటన్నింటిని ఆయన తిరస్కరించారని చెప్పారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ఉద్దేశించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత కారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచించే పరిస్థితి ఉందని అన్నారు. దీనిపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే స్పందించారు. రోడ్ ప్రాజెక్టు ఒక సామాజిక సమస్య తీర్చడానికి ఉద్దేశించిన అంశమని ఇంతవరకూ తాను ఆలోచించనే లేదని కౌంటర్ ఇచ్చారు. టన్నెల్ ప్రాజెక్టు రాజధాని ట్రాఫిక్ కష్టాలను తీరుస్తుందని డీకే చెబుతుండగా, ఆ ప్రాజెక్టును రద్దు చేసి ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ కొన్ని ప్రతిపాదనలను తేజస్వి సూర్య డిప్యూటీ సీఎం ముందుంచారు. డీకేను స్వయంగా ఆయన కలిశారు. అయితే ప్రత్యామ్నాయం అడిగితే సొరంగ మార్గమే వద్దని తేజస్వి చెప్పినందున ఆయన సలహాతో ప్రాజెక్టును ఆపేయలేమని డీకే మీడియా ముందు స్పష్టం చేశారు. ప్రజలు కార్లు కొనడం వెనక సామాజిక పరిస్థితి తేజస్వికి అర్థం కాదన్నారు. ఇవాళ సొంతకారు లేని అబ్బాయిలకు ఆడపిల్లను ఇవ్వడానికి కూడా వెనుకంజ వేస్తున్న పరిస్థితి ఉందని డీకే అన్నారు. డీకే వ్యాఖ్యలపై అంతే వేగంగా తేజస్వి స్పందించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ ప్రాజెక్ట్ తీసుకువచ్చారని తాను ఇంతకాలం అనుకున్నానని, కానీ ఇది ఒక సామాజిక సమస్యని తీర్చేందుకు ఉద్దేశించినదని డీకే స్పష్టత ఇచ్చారని అన్నారు. తాను చాలా తెలివి తక్కువగా ఆలోచించానంటూ వ్యాఖ్యానించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్యలతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే ఈ ఐటీ రాజధాని కష్టాలకు టన్నెల్ ప్రాజెక్ట్ ఒక మంచి పరిష్కారం అని డీకే ఎప్పటినుంచో చెప్తున్నారు. దానివల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజా రవాణా విషయంలో సరైన పరిష్కారం కాదని సూర్య వ్యతిరేకిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

## ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ

## ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక

హైదరాబాద్,

తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, విదర్భా ప్రాంతాలకు తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే కొన్ని గంటల్లో ఏపీ,తెలంగాణ, విదర్భా, మరాఠవాడాలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానంతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్–మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లాలకు ఈప్రమాదం పొచివుంది. మరాఠవాడా సమీప ప్రాంతాలలైన నాందేడ్, హింగోలి, పర్భణీ. విదర్భా ప్రాంతం కూడా ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలో ఉన్నాయి. బుల్ధానా, అకోలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్పూర్ జిల్లాలకు ఎ÷–లాష్ ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయి. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లొదని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని సూచించింది. రైతులు పంటలు, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతవారణ శాఖ పేర్కొంది.

# పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను

## రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది

## ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం

## పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి

## నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం

## సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం

## పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు

## ఏరియల్ సర్వే ద్వారా పరస్థితిని సమీక్షించిన సిఎం

కొనసీమ,

మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక



సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా



దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల



చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## రంజీ ట్రోఫీ చరిత్రలో అరుదైన సంఘటన

### కేవలం 90 ఓవర్లలోనే ముగిసిన మ్యాచ్

### రంజీలో తలపడ్డ సర్వీసెస్, అసోం జట్లు

రంజీ ట్రోఫీ చరిత్రలో అరుదైన సంఘటన నమోదైంది. కేవలం 90 ఓవర్లలోనే మ్యాచ్ ముగిసింది. 91 ఏళ్ల రంజీ ట్రోఫీ హిస్టరీలో ఇంత తొందరగా (ఓవర్ల పరంగా) ముగిసిన మ్యాచ్ ఇదే కావడం విశేషం. పూర్తిగా బౌలర్లు ఆధిపత్యం కనబర్చిన ఈ మ్యాచ్?లో నాలుగు ఇన్నింగ్స్?ల్లో కలిపి 32 వికెట్లు నేలకూలాయి. ఓవరాల్?గా 359 పరుగులు నమోదు అయ్యాయి.025– 26 రంజీలో భాగంగా అక్టోబర్ 25న రెండో రౌండ్ మ్యాచ్?లు ప్రారంభం అయ్యాయి. ఇందులో ఎలైట్ గ్రూప్ %జ% నుంచి సర్వీసెస్– అసోం జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో ఇరు జట్ల బౌలర్లు చెలరేగిపోయారు. తొలి ఇన్నింగ్స్?లో మొదట బ్యాటింగ్ చేసిన అసోం 17.2 ఓవర్లలో 103 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 29.2 ఓవర్లకు 108 రన్స్?కు కుప్పకూలింది. దీంతో తొలి రోజు ముగియక ముందే రెండు జట్లు మొదటి ఇన్నింగ్స్?ల్లో ఆలౌట్ అయ్యాయి. మొదటి రోజు చివరి సెషన్?లో అసోం జట్టు రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించింది. రెండో ఇన్నింగ్స్?లో కూడా తొలి రోజే అసోం 5 వికెట్లు కోల్పోయింది. 56–5 స్కోర్?తో తొలి రోజు ఆట ముగిసింది. ఇక రెండో రోజు మొదటి సెషన్?లోనే అసోం ఆలౌటైంది. ఓవర్?నైట్ స్కోర్ 56–5 కు అసోం కేవలం 19 రన్స్? జోడించి మిగిలిన 5 వికెట్లు కోల్పోయింది. 29.3 ఓవర్లలో 75 పరుగులకు కుప్పకూలింది. ఇక 71 పరుగుల టార్గెట్?తో బరిలోకి దిగిన సర్వీసెస్ జట్టు 13.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇలా మొత్తం ఈ మ్యాచ్?లో ఇరు జట్లు కలిపి 540 బంతులు మాత్రమే ఆడాయి. ఓవరాల్?గా ఈ మ్యాచ్?లో దీంతో రంజీ చరిత్రలోనే అతి తక్కువ ఓవర్లలో ముగిసిన మ్యాచ్?గా ఇది రికార్డు కొట్టింది. గతంలో ఈ రికార్డు దిల్లీ– రైల్వేస్ మ్యాచ్?పై ఉండేది. 1961–62లో దిల్లీ– రైల్వేస్ మధ్య మ్యాచ్? కేవలం 547 బంతుల్లోనే ముగిసింది. ఇందులో 221 పరుగులు నమోదు అయ్యాయి.యంగ్ బ్యాటర్ రియాన్ పరాగ్ ఈ మ్యాచ్?లో బౌలింగ్?లో అదరగొట్టాడు. ఈ టోర్నీలో అసోం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న రియాన్ తొలి ఇన్నింగ్స్?లో 10 ఓవర్లు బౌలింగ్ చేసి 5 వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. అలాగే తొలి ఇన్నింగ్స్?లో 35 పరుగులు బాది బ్యాటింగ్?లోనూ ఫర్వాలేదనిపించాడు. ఇక రెండో ఇన్నింగ్స్?లో సర్వెసెస్ కోల్పోయిన రెండు వికెట్లు కూడా రియాన్ పరాగే పడగొట్టాడు. ఇలా మ్యాచ్?లో రియాన్ 7 వికెట్లతో సత్తా చాటాడు.

## భారత ఓపెనర్ ప్రతికా రావల్ కు తీవ్ర గాయం

2025 మహిళల వరల్డ్?కప్? లీగ్ స్టేజ్?లో భారత్– బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది. తొలి నుంచీ వర్షం ఆటకు అంతరాయం కలిగించడంతో మ్యాచ్?ను 27 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 27 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో భారత్ ఆధిపత్యం ప్రదర్శిస్తూ విజయం వైపునకు దూసుకెళ్తుండగా వర్షం మరోసారి ఆటకం కలిగించింది. 8.4 ఓవర్ల వద్ద వర్షం రావడంతో ఆట ఆగిపోయింది. అప్పటికి భారత్ స్కోర్ 57–0 గా ఉంది. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్?ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. అయితే ఈ మ్యాచ్?లో భారత్?తు అతిపెద్ద షాక్ తగిలింది. సెమీఫైనల్?కు ముందు స్టార్ ఓపెనర్ గాయపడడం టీమ్ఇండియా ఫ్యాన్స్?ను ఆందోళనకు గురిచేస్తుంది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ ప్రతికా రావల్ ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు తీవ్ర గాయానికి గురైంది. దీప్తి శర్మ బౌలింగ్?లో బంగ్లా బ్యాటర్ ఆఫ్ సైడ్? బాదిన షాట్? బౌండరీ వైపునుకు దూసుకెళ్తుంది. అక్కడే ఫీల్డింగ్? చేస్తున్న ప్రతీక బంతిని ఆపే ప్రయత్నంలో జారి పడింది. దీంతో ఆమె కాలి చీలమండ మెలికపడి నొప్పితో విలవిల్లాడింది. వెంటనే వైద్య సిబ్బంది వచ్చి ఆమెను మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ప్రతీక కుంటుతూ కనిపించింది. 'ఫీల్డింగ్ చేస్తుండగా ప్రతీకా రావల్ గాయపడింది. ఆమె కాలి చీలమండకు గాయమైంది. ప్రస్తుతం ఆమె స్కానింగ్?కు వెళ్లింది. రిపోర్టులు రావాల్సి ఉంది. బీసీసీఐ వైద్య సిబ్బంది మాత్రం ఆమె పురోగతిని పర్యవేక్షిస్తుంది' అని టీమ్ఇండియా మేనేజ్?మెంట్ పేర్కొంది. కాగా, ఈ టోర్నీలో ప్రతీకా ఓపెనర్?గా భారత్?కు అద్భుతమైన ఆరంభాలు ఇస్తోంది. గత మ్యాచ్?లో న్యూజిలాండ్?పై 122 పరుగుల భారీ ఇన్నింగ్స్?తో సత్తా చాటింది. ప్రస్తుత టోర్నీలో ప్రతీక 6 ఇన్నింగ్స్?ల్లో 51 యావరేజ్?తో 308 పరుగులు చేసింది. అయితే భారత్ ఈనెల 30 (గురువారం) రెండో సెమీఫైనల్? ఆడాల్సి ఉంది. ఈ పోరులో బలమైన ఆస్ట్రేలియాను ఢీ కొట్టాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రతీక తొందరగా కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.ఇక ఈ మ్యాచ్ రద్దు అవ్వడంతో ఇరుజట్లకు చెరో పాయింట్ దక్కింది. దీంతో భారత్ 7 మ్యాచ్?ల్లో 3 విజయాలతో భారత్ (7 పాయింట్లు) నాలుగో స్థానంతో లీగ్ స్టేజ్?ను ముగించింది. మరోవైపు బంగ్లాదేశ్ ఏడింటిలో ఒకే ఒక్క విజయం (3 పాయింట్లు)తో ఏడో స్థానంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇక టోర్నీలో ఒక్క ఓటమి లేని ఆస్ట్రేలియా (13 పాయింట్లు) టాప్?లో ఉండగా, ఇంగ్లాండ్ (11 పాయింట్లు), సౌతాఫ్రికా (10 పాయింట్లు) రెండు, మూడు స్థానాల్లో వరుసగా ఉన్నాయి.

## రోహిత్ శర్మకు ప్రత్యేక అభినందనలు

### రోహిత్, గిల్‌పై గంభీర్ ప్రశంసలు..

ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో భారత్ ఘన విజయం సాధించిన తర్వాత, టీమ్ ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన ఓపెనర్ల భాగస్వామ్యాన్ని, ముఖ్యంగా రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ల నిలకడైన ఆటతీరును ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆ తరువాత విరాట్ కోహ్లీ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియా నిర్దేశించిన 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తొలి వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ భాగస్వామ్యం ఎంతో కీలకమైందని గంభీర్ అభివర్ణించారు. గంభీర్ మాట్లాడుతూ, "బ్యాటింగ్‌లో, శుభ్‌మన్, రోహిత్‌ల మధ్య నెలకొల్పిన భాగస్వామ్యం చాలా చాలా ముఖ్యమైనదని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా 60 పరుగులకు వికెట్ కోల్పోకుండా మంచి పునాది వేశారు" అని అన్నారు. గిల్ అవుట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో కలిసి అజేయంగా 168 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీ (121 నాటౌట్) చేయగా, కోహ్లీ 74 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ ప్రదర్శనపై గౌతమ్ గంభీర్ ఉప్పొంగిపోయారు. గంభీర్ మాట్లాడుతూ "ఆ తరువాత రోహిత్, విరాట్ మధ్య భాగస్వామ్యం కూడా అద్భుతంగా ఉంది. ఇది చాలా క్లినికల్‌గా (నిర్ణయాత్మకంగా) కూడా ఉంది" అంటూ పొగడ్తలు ముంచెత్తారు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన సెంచరీని పూర్తి చేయడంతో పాటు, ఆస్ట్రేలియాపై భారత్‌కు ఓదార్పు విజయాన్ని అందించడంలో వారిద్దరి కృషిని గంభీర్ కొనియాడారు. గంభీర్ ప్రత్యేకంగా రోహిత్‌ను ప్రస్తావిస్తూ, "మరో సెంచరీ చేసిన 'రో' (రోహిత్ శర్మ)కి ప్రత్యేక అభినందనలు. అద్భుతమైన ఇన్నింగ్స్! అన్నిటికన్నా ముఖ్యమైన విషయం ఏంటంటే, నువ్వు ఈ మ్యాచ్‌ను ముగించావు. విరాట్ కూడా అలాగే!" అని అన్నారు.ఈ మ్యాచ్–విన్నింగ్ ప్రదర్శనతో రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు లభించింది.

## పృథ్వీ షా విధ్వంసకర ద్విశతకం

టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్న వెటరన్ బ్యాటర్ పృథ్వీ షా విధ్వంసకర ద్విశతకంతో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీ 2025లో మహారాష్ట్రకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ మాజీ ముంబై బ్యాటర్.. చండీఘడ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో 141 బంతుల్లోనే డబుల్ సెంచరీ సాధించాడు.రంజీ ట్రోఫీ చరిత్రలోనే ఇది రెండో వేగవంతమైన ద్విశతకం. ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ రికార్డ్ రవిశాస్త్రి పేరిట ఉంది. 1984–85 సీజన్‌లో రవి శాస్త్రి 123 బంతుల్లోనే డబుల్ సెంచరీ సాధించాడు. తాజాగా పృథ్వీ షా 141 బంతుల్లో డబుల్ సెంచరీ సాధించి రెండో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో రాహుల్ సింగ్(143 బంతుల్లో) రికార్డ్‌ను పృథ్వీ షా బద్దలు కొట్టాడు.72 మ్యాచ్‌ల్లో సెంచరీ పూర్తి చేసుకున్న పృథ్వీ షా.. మరో 71 బంతుల్లో డబుల్ సెంచరీ మార్క్ అందుకున్నాడు. రంజీలో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డ్ రిషభ్ పంత్(48 బంతుల్లో) పేరిట ఉండగా.. రాజేశ్ బోరా(56), రియాన్ పరాగ్(56), రూబెన్ పాల్(60), రజత్ పటిదార్(68) పృథ్వీ షా కన్నా ముందున్నారు. రంజీల్లో మహారాష్ట్ర తరఫున ఇదే వేగవంతమైన సెంచరీ కావడం గమనార్హం. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పృథ్వీ షాకు ఇది 14వ శతకం.ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 8 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపర్చిన పృథ్వీ షా.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం దుమ్మురేపుతున్నాడు. తనదైన బ్యాటింగ్‌తో డబుల్ సెంచరీ దిశగా కొనసాగుతున్నాడు. పృథ్వీ షా విధ్వంసకర బ్యాటింగ్‌తొ మహారాష్ట్ర భారీ స్కోర్ దిశగా సాగుతోంది. రంజీ ట్రోఫీలో మహారాష్ట్ర తరఫున అరంగేట్ర ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన పృథ్వీ షా.. రెండో ఇన్నింగ్స్‌లో 75 పరుగులతో రాణించాడు. ఈ సీజన్ ప్రారంభానికి ముందే ముంబై నుంచి మహారాష్ట్రకు మారిన పృథ్వీ షా.. ముంబైతోనే జరిగిన వామప్ మ్యాచ్‌లో 181 పరుగులు చేశాడు. బుచ్చి బాబు టోర్నీలో తొలి మ్యాచ్‌లోనే 111 పరుగులు చేసాడు. తాజాగా మరో భారీ శతకంతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ సీజన్‌లో అతను ఇదే జోరు కొనసాగిస్తే.. అతి త్వరలోనే టీమిండియా తరపున టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశం లభిస్తోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన మహారాష్ట్ర తొలి ఇన్నింగ్స్‌లో 313 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(116) సెంచరీతో రాణించగా.. సౌరభ్ నవలే(66) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అనంతరం చండీఘడ్ 209 పరుగులకే ఆలౌటైంది. నిషంక్ బిర్లా(56), రమన్ బిష్ణోయ్(54)హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అనంతరం మహారాష్ట్ర రెండో ఇన్నింగ్స్‌లో 41 ఓవర్లు ముగిసే సరికి 2 వికెట్లకు 285 పరుగులు చేసింది. క్రీజులో పృథ్వీ షా(200 బ్యాటింగ్)తో పాటు రుతురాజ్ గైక్వాడ్(6 బ్యాటింగ్) ఉన్నాడు.

## కోహ్లీ, రోహిత్ నాశనం కోరుకున్నారు

### ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు

సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విఫలమవ్వాలని కొంతమంది కోరుకున్నారని, వారు రిటైర్మెంట్ ప్రకటించాలని భావించారని తెలిపాడు. ఈ ఇద్దరిపై అనవసరమైన నెగటివిటీని క్రియేట్ చేస్తూ విమర్శలు గుప్పించారని మండిపడ్డాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియా పర్యటనతో టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన కోహ్లీ, రోహిత్ తొలి మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు. కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ కాగా.. రోహిత్ తొలి మ్యాచ్‌లో 8 పరుగులకే ఔటయ్యాడు. ఆఖరి మ్యాచ్‌లో ఇద్దరూ అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు. రోహిత్(121) సెంచరీతో చెలరేగగా.. కోహ్లీ(74) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. అయితే తొలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన కోహ్లీపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. రిటైర్మెంట్ ప్రకటించాలనే మాటలు వినిపించాయి. ఈ విమర్శలపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఏబీ డివిలియర్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. 'ప్రజలు ఏం అనుకుంటున్నారో అర్థం కావడం లేదు. అసలు వారిని ప్రజలు అని పిలవచ్చో లేదో కూడా తెలియదు. క్రీడాకారులు తమ కెరీర్ చివరి దశకు చేరుకోగానే.. బొద్దింకల్లా బొక్కల్లో నుంచి బయటకు వచ్చినట్లు వచ్చి విమర్శలు గుప్పిస్తారు. ఇలా ఎందుకు చేస్తారు? దేశం కోసం, క్రికెట్ కోసం తమ జీవితాన్ని ధారపోసిన ఆటగాళ్లపై ఎందుకు ఇంత నెగటివిటీని పెంచుతారు? వారిని గౌరవించుకోవడానికి ఇదే సరైన సమయం.గత కొద్ది నెలలుగా కోహ్లీ, రోహిత్ చాలా విమర్శలు ఎదుర్కొన్నారు. కారణం ఏంటో తెలియదు కానీ ప్రతీ ఒక్కరు కోహ్లీ, రోహిత్‌లను తక్కువ చేసే ప్రయత్నం చేశారు. నేను కొంతమంది గురించి ఈ వ్యాఖ్యలు చేస్తున్నాను. ఎందుకంటే మెజార్టీ ప్రజలు రోహిత్, విరాట్ కోహ్లీలను ఆరాధిస్తారు. వారి అద్భుతమైన కెరీర్‌ను కొనియాడుతారు. వారి సక్సెస్‌ను సంబరాలు చేసుకుంటారు. వారి సక్సెస్‌ను మరోసారి సెలెబ్రేట్ చేసుకోవడానికి ఇదే అద్భుతమైన సమయం'అని ఏబీ డివిలియర్స్ చెప్పుకొచ్చాడు.

## దుమ్మురేపిన స్మృతి మంధాన!

ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన దుమ్మురేపింది. కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్‌తో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో స్మృతి మంధాన అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరిగిన గత లీగ్ మ్యాచ్‌లో మంధాన సెంచరీతో చెలరేగిన విషయం విదితమే. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 ఇన్నింగ్స్‌లు ఆడిన మంధాన 365 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. ఇదే టోర్నీలో ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. దాంతో స్మృతి మంధాన ఖాతాలో 828 రేటింగ్ పాయింట్స్ చేరాయి. స్మృతి మంధాన కెరీర్‌లో ఇదే అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్. మంధాన తర్వాత ఆష్లీన్ గార్డ్‌నర్(731) రేటింగ్ పాయింట్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఆమె ఆరు స్థానాలు ఎగబాకింది. మంధానకు ఆమెకు 97 పాయింట్ల వ్యత్యాసం ఉంది. లారా వోల్వార్ట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి మరే బ్యాటర్ టాప్–10లో



లేకపోవడం గమనార్హం. హర్మన్ ప్రీత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 18వ స్థానంలో నిలవగా.. జెమీమా రోడ్రిగ్స్ 8 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌పై సెంచరీతో చెలరేగిన ప్రతికా రావల్ 12 స్థానాలు ఎగబాకి 27వ ర్యాంక్ అందుకుంది. బౌలింగ్ విభాగంలో ఆస్ట్రేలియా బౌలర్ అలానా కింగ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఆ దేశానికే చెందిన ఆష్లీ గార్డ్‌నర్ రెండో స్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్ మరిజన్నే కాప్ నాలుగు, దీప్తి శర్మ ఐదో స్థానంతో సరిపెట్టుకుంది.గురువారం జరగనున్న సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. సమష్టిగా రాణిస్తేనే ఆస్ట్రేలియాపై టీమిండియాకు విజయం దక్కనుంది.

## టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్లు

టీ20 ఇంటర్నేషనల్ ఫార్మాట్ వచ్చాక క్రికెట్‌లో వేగం పెరిగింది. ఒకప్పుడు వన్డేలో సెంచరీ అంటే ప్రత్యేకంగా ఉండేది. కానీ పొట్టి పార్మాట్లో 20 ఓవర్ల ఆటలో సెంచరీ సాధించడం చాలా మంది దిగ్గజాలకు ఇప్పటికీ ఒక సవాలుగా మారింది. కేవలం 120 బంతుల ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడానికి బ్యాటర్లకు క్లీన్ హిట్టింగ్, నిలకడ, టెక్నిక్ అవసరం. ఇటీవల కాలంలో టీ20 క్రికెట్‌లో అనేక విధ్వంసకర బ్యాటర్లు తెరపైకి వచ్చారు. వారు పరుగులు సాధించడమే కాకుండా, మెరుపు సెంచరీలు సాధించి బౌలర్లకు ముప్పు తెచ్చారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్, రోహిత్ శర్మ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రిటకెట్లో 5 సెంచరీలతో గ్లెన్ మాక్స్‌వెల్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 2007లో టీ20 ఇంటర్నేషనల్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటివరకు 159 మ్యాచ్‌లలో 4,231 పరుగులు చేశాడు. హిట్ మ్యాన్ అత్యధిక స్కోరు 121 పరుగులు. 140 స్ట్రైక్ రేట్, 32 కంటే ఎక్కువ సగటుతో రోహిత్ చాలాసార్లు టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్




ఇంటర్నేషనల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో ఒకడు. 2012 నుండి 2025 వరకు ఆడిన 124 %ు%20 మ్యాచ్‌లలో మాక్సీ 5 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతడి అత్యుత్తమ స్కోరు 145 పరుగులు కాగా, ఫార్మాట్లో మొత్తం 2833 పరుగులు చేశాడు. 156 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధిస్తూ మాక్స్‌వెల్ ఫార్మాట్‌లో ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కంటిమీద



కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఫిల్ సాల్ట్ ఇటీవల అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. ఫిల్ సాల్ట్ కేవలం 50 మ్యాచ్‌లలోనే 4 సెంచరీలు సాధించాడంటే అతడు ఏ స్థాయిలో చెలరేగుతాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సాల్ట్ స్ట్రైక్ రేట్ 168 కంటే ఎక్కువ. ఇది ఈ ఫార్మాట్‌లో కనీసం 50 మ్యాచ్‌లాడిన ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అత్యధికం. ఫిల్ సాల్ట్‌ను ఇంగ్లాండ్ జట్టుకు టీ20 స్పెషలిస్ట్ అని భావిస్తారు. టీమిండియా 'మిస్టర్ 360 డిగ్రీ' ఆటగాడిగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ సూర్య ఇప్పటివరకు 90 మ్యాచ్‌లలో 2670 పరుగులు చేయగా, ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి. 164 స్ట్రైక్ రేట్, 37 సగటుతో సూర్య క్రికెట్‌లోని అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. సమోవాకు చెందిన డేరియస్ విస్సర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. విస్సర్ కేవలం 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పొట్టి ఫార్మాట్‌లో విస్సర్ ఇప్పటివరకు 578 పరుగులు చేశాడు. అతని సగటు 41 కంటే ఎక్కువ, కాగా స్ట్రైక్ రేట్ 150 పైగా ఉంది.



# సహజీవనాన్ని సమాజం ఎల్లప్పుడూ అంగీకరించకపోవచ్చు కానీ చట్టం నిషేధించదు

### సఖ్యత ఫ్యామిలీ కౌన్సిలింగ్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29:**

సహజీవనం (లైవ్ -ఇన్ -రిలేషన్షిప్) అంటే, ఒక పురుషుడు, ఒక మహిళ వివాహం చేసుకోకుండా, కానీ భర్త, భార్యలాగా కలిసి ఒకే ఇంట్లో జీవించడం. వీరు పరస్పర అంగీకారంతో జీవిస్తారు. కానీ వారి సంబంధం చట్టబద్ధమైన వివాహం (లీగల్ మ్యారేజ్) కాదు.

భారత చట్టం ఏం చెప్తుంది?



భారత రాజ్యాంగం ప్రకారం, ప్రతి పెద్దవారికి (18 సంవత్సరాలు పైబడిన వారికి) తమకు నచ్చిన వ్యక్తితో జీవించే హక్కు ఉంది. ఇది ఆర్టికల్ 21 (రైట్ టూ లైఫ్ అండ్ పర్సనల్ లి బర్టీ) కింద వస్తుంది.

అందువల్ల సహజీవనం ఒక నేరం కాదు. కోర్టులు దీనిని సమాజం అంగీకరించకపోయినా, చట్టపరంగా నిషేధించలేము అని స్పష్టం చేశాయి.

కొన్ని ముఖ్యమైన సుప్రీంకోర్టు తీర్పులు: 1. డి. వెలుసామి వి. డి. ప్యాచ్చమ్మల్ (2010)
సహజీవనం ఒక మ్యారేజ్ -లైక్ -రిలేషన్షిప్ అయితే, ఆ మహిళకు చట్టపరమైన రక్షణ ఉంటుంది.

అలాంటి సంబంధం ఉండాలంటే: ఇద్దరూ పెద్దవారు కావాలి.
స్వచ్ఛంద అంగీకారం ఉండాలి. కొంతకాలం పాటు ఒకే గృహంలో జీవించాలి. వారు సమాజం ముందు భార్యాభర్తలా కనిపించాలి. 2. ఇంద్ర శర్మ వి, వికేవి శర్మ (2013)కోర్టు తెలిపింది: సహజీవనం కొత్త సామాజిక వాస్తవంబీ దీనిని చట్టపరంగా గుర్తించడం అవసరం.
మహిళలు అటువంటి సంబంధంలో అన్యాయంగా విడిచిపెట్టబడితే వారికి రక్షణ హక్కులు ఉన్నాయి.

సహజీవనంలో హక్కులు, రక్షణలు ఏంటి?

మహిళల హక్కులు

1. డోమెస్టిక్ వైయలెన్స్ ఏసిటి, 2005 కింద రక్షణ ఉంటుంది.
అంటే ఒక పురుషుడు సహజీవనంలో ఉన్న మహిళను శారీరకంగా లేదా మానసికంగా వేధిస్తే, ఆమెకు చట్టపరంగా రక్షణ లభిస్తుంది.
2. మైంటెనెన్సు (పోషణ) హక్కు:
కొన్నిసార్లు కోర్టు ఆ మహిళకు ఆర్థిక సహాయం (మైంటెనెన్సు) ఇవ్వమని ఆదేశించవచ్చు, ముఖ్యంగా ఆమె దీర్ఘకాలం ఆ వ్యక్తితో జీవించినట్లయితే.

పిల్లల హక్కులు

1. సహజీవనంలో పుట్టిన పిల్లలు లెజిగిమెంట్ (సహజ పిల్లలు) గా పరిగణించబడతారు.
2. వారికి తల్లిదండ్రుల ఆస్తిపై హక్కులు ఉంటాయి.
(ఉదా: తుల్సా వి. దుర్గతీయ, 2008 ౨ సుప్రీం కోర్టు తీర్పు)

ఆస్తి మరియు ఇతర హక్కులు

సహజీవనం వివాహం కాదు, కాబట్టి పత్ని, భర్తల మాదిరిగా సహజ ఆస్తి హక్కులు ఉండవు. కానీ పిల్లలకు మాత్రం హక్కు ఉంటుంది. మహిళకు పోషణ హక్కు లేదా రక్షణ హక్కు లభించవచ్చు, కోర్టు దానిని మ్యారేజ్ -లైక్- రిలేషన్షిప్ గా గుర్తిస్తే.



సహజీవనం సమాజం ఎల్లప్పుడూ అంగీకరించకపోవచ్చు, కానీ చట్టం దానిని నిషేధించదు.
ఇది వ్యక్తిగత స్వేచ్ఛ (పెర్సొనల్ ఛాయస్) కింద రక్షించబడుతుంది.

**అడ్వకేట్ రాజలింగు**

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29:**

అమృత్ 2.0 పథకం క్రింద జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని, ఇందు కొరకు అవసరమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో డిటిసిపి సంయుక్త సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని, మంచిర్యాల డిటిసిపిఓ సంపత్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన అంశంపై మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, మందమర్రి మున్సిపల్ అధికారులకు మొదటి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పన సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. నగరం ప్రస్తుత స్థితిని అర్థం చేసుకోవడానికి, 20 సంవత్సరాల వరకు భవిష్యత్తు అవసరాలు అంచనా వేయడానికి ప్రాదేశిక వివరాలను సేకరించాలని తెలిపారు. డిజిటల్ మ్యాపింగ్ లో డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి భూ వినియోగ మ్యాప్‌లు రూపొందించవచ్చని, నూతన డేటాను ప్రతిబింబించేలా జిఐఎస్ ఆధారిత ప్లాన్‌లను నవీకరించవచ్చని, తద్వారా అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్తు అభివృద్ధికి భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, వివిధ రంగాల అభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. 2051 సంవత్సరం నాటికి జనాభా మరింత పెరిగే అవకాశం ఉందని, తరగతుల వారీగా జనాభా ప్రాతిపదికన ప్రజలకు అవసరమైన ఇండ్లు, త్రాగునీరు, రహదారులు, ఇతర ప్రజాసేవలు ప్రణాళికాబద్ధంగా అందించేందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని తెలిపారు. ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా, ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో భాగంగా ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 37.67 కిలోమీటర్ల ఏరియాలో, మందమర్రి మున్సిపల్ పరిధిలో 38.98 కిలోమీటర్ల ఏరియాలో డ్రోన్, సోషియో ఎకనామిక్ సర్వే పూర్తి చేయడం జరిగిందని, ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యకలాపాల సమయంలో అవసరమైన మద్దతును అందించాలని, సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని, కార్యక్రమ నిర్వహణ కొరకు టిపిబివోలు, వార్డు ఆఫీసర్ లను సహాయకులుగా నియమించి బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత కార్యకలాపాల నిర్వహణలో మున్సిపాలిటీలో పబ్లిక్ నోటీస్ జారీ చేయాలని, సర్వే కార్యకలాపాల సమయంలో కన్సల్టెంట్ లకు అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో రూపొందించే జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29:**





అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఉప తహశీల్దార్ సంతోష్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో పృథ్వీరాజ్ కు సన్మానం .

**- మరికల్ మండల విద్యాశాఖ అధికారి మిర్జా కలీముల్ల**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్ - 29.**



మరికల్ మండలానికి నూతన ఎంపీడీవో గా వచ్చిన పృథ్వీరాజ్ ను మరికల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారి మిర్జా కలీముల్ల బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది హరి ప్రసాద్ ,ఐ ఈ ఆర్ పి కోఆర్డినేటర్, శివకుమార్, అరుణ సీఆర్పీలు మరియు ప్రవీణ్ కుమార్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మరికల్ బస్టాండ్ లో వర్షం పడిందా !!! చిత్తడే చిత్తడి...

### - పట్టించుకోని ఆర్టీసీ అధికారులు...



**అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 29,**



నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వర్షానికి చిత్తడే చిత్తడిగా మారింది. కురిసిన వర్షానికి ఆర్టీసీ బస్టాండు చిత్తడిగా మారి గుంతల మయంగా మారింది. వర్షం కురిస్తే చాలు మరికల్ ఆర్టీసీ బస్టాండ్ బురదమయంగా మారుతుందని పలు ప్రజాసంఘాల నాయకులు, ప్రయాణికులు గతంలో పలుసార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో మరమ్మత్తు పనులు చేపట్టాలని పలు ప్రజాసంఘాల నాయకులు, ప్రయాణికులు, అధికారులను కోరుతున్నారు.

# బిఎస్పి జిల్లా ఇంచార్జ్ లుగా దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29:**



బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) జిల్లా ఇంచార్జ్ లుగా దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు లు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ లోని బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగుల కిరణ్ బాబు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన బీఎస్పీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని, మాయావతి ఆశయాలను, ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా కాన్షీరాం ఆశయాలకు అనుగుణంగా, పార్టీకి విధేయుడిగా పనిచేస్తానని తెలిపారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా ఇంచార్జ్ లుగా నియమితులైన దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ నిషాని రామచంద్రం, రాష్ట్ర కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద్ రావు, రాష్ట్ర నాయకులు కాదాశి రవీందర్, గాజుల శంకర్, కృష్ణ, తిరుపతి లు పాల్గొన్నారు.

# బాలల గుర్తింపును వెల్లడించడం చట్టా రీత్యా నేరం.. ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి

**అక్షరకలం నల్గొండ**

ఆధరణ, సంరక్షణ అవసరమైన బాలల గూర్చి లేదా చట్టం తో విభేధించబడిన బాలల కు సంబంధించిన వారి ఫోటో, పేర్లు, చిరునామా, పాఠశాల లేదా బాలలను గుర్తించేందుకు అవకాశము వున్న ఏ విషయాన్ని అయిన వెల్లడించడం చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ వార్తాలు, టివి చానల్, సోషల్ మీడియలలో ప్రచురించడం, లేదా ప్రసారం చేయడం నేరమని పేర్కొన్నారు. అంశాలను ఉల్లంఘించిన ఏ వ్యక్తి లేదా సంస్థ పైన జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2015 సెక్షన్ 74 ప్రకారం గరిష్టంగా 6 నెలల కాలం జైలుశిక్ష లేదా గరిష్టంగా రెండు లక్షల రూపాయల వరకూ జరిమాన లేదా రెండు శిక్షలనూ విధించడం జరుగుతుందని తెలిపారు.

# పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివి




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29:**

పోలీస్ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలు మరువలేమని, వారి త్యాగాలను వెలకట్టలేమని, ప్రతీ ఒక్కరూ పోలీస్ అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో (ఫ్లాగ్ డే) భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవనంలో బుధవారం బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ అద్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసిపి ఏ రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది అత్యంత చురుగ్గా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్, బెల్లంపల్లి 1 టౌన్ సిఐ కే శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, ఇతర ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, పోలీస్ అమరుల త్యాగ ఫలంగానే నేడు దేశం, రాష్ట్రంలోని ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. పేద ప్రజలు, బాధితులకు సత్వర న్యాయం అందించడం కొరకు ధర్మం పక్షాన నిలిచి, మెరుగైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పని చేసినప్పుడే అమరుల త్యాగానికి నిజమైన నివాళి అని తెలిపారు. తలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బులతో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, రక్త దానం చేయడం అనేది సామాజిక సేవా కార్యక్రమని, రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దని ఆయన సూచించారు. ఈ మెగా రక్తదాన శిబిరంలో మొత్తం 246యూనిట్ల రక్త సేకరించామని, సేకరించిన రక్తంతో ఆపదలో ఉన్న వారి ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి ఆరు నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు. అదేవిధంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన పోలీస్ సిబ్బంది, యువతకు, ప్రజలందరికీ, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 1 టౌన్ సిఐ కే శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తాండూర్ సిఐ దేవయ్య, మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, సబ్ డివిజన్ ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది, యువత, పాల్గొన్నారు.

# ఉరుమడ్ల బిసి హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు.

**చిట్యాల : (అక్టోబర్ 29) అక్షర కలం, ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహన్ని చిట్యాల ఎంపీడీఓ జయలక్ష్మి, ఇంచార్జీ తహసిల్దార్ బి.విజయ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ లో ఉన్న రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు, వారికి అందిస్తున్న ఆహర పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా, ఆరోగ్య పరిస్థితులను, వసతి గృహ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న అనేక వసతులను సద్వినియోగం చేసుకోని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ షరీఫ్, హాస్టల్ వార్డన్ కే.ప్రసాద్, ట్యూటర్స్ పట్ల జనార్ధన్, మేడబోయున శ్రీను, బోయ స్వామి, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సిరిపురం గ్రామంలో వ్యక్తి అదృశ్యం

నకిరేకల్ నియోజకవర్గం : (అక్టోబర్ 29) అక్షర కలం, ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన శివరాత్రి తేజ(29) అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. రామన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేజ తన భార్య అయిన శిరీష ను గత కొద్దికాలంగా వేధింపులకు గురి చేయటంతో ఈ విషయాన్ని తల్లిదండ్రులకు, కుల పెద్దమనుషులకు చెప్పిందని , వారు శివరాత్రి తేజను మందలించగా ఈ విషయం మనసులో పెట్టుకొని ఈనెల 25 తారీఖున ఉదయం 5:30 సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడని బంధువుల దగ్గర చుట్టుపక్కల ఎక్కడ వెతికిన ఆచూకీ తెలియక పోవడంతో శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు.

# ఏరియా లక్ష్యసాధనకు సహకరించండి

ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ

గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో 11వ స్ట్రక్చరల్ సమావేశం



అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 29:

సింగరేణి యాజమాన్యం ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్య సాధనకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనకు సహకరించారో, అదేవిధంగా ఇక ముందు సైతం సహకరించాలని యూనియన్ నాయకులను ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన కార్మికుల పలు సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘమైనా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తో 11వ ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో, ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి సైతం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా గడిచిన స్ట్రక్చరల్ సమావేశాలలో జరిగిన పనుల పురోగతిని చర్చించారు. గుర్తింపు సంఘ నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జీఎం స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డిజిఎం ఈ అండ్ ఎం ఎం సురేష్, సివిల్ ఎస్ఈ రాము, ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ ఎం మధు కుమార్, డివైపిఎం సందీప్, ఏరియా ఉన్నతాధికారులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ దత్తత వ్యాపారం గుట్టు రట్టు

24 గంటల్లో ఇద్దరు పసికందులను రక్షించిన పోలీసులు

7 గురు నిందితుల అరెస్ట్, కస్టడీలో మధ్యవర్తి

ఇది పోలీస్ డిపార్ట్మెంట్ కు గర్వకారణం

పసికందులను రక్షించిన బృందాన్ని అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నిర్మల హాస్పిటల్, గుర్రంపోడు కేంద్రంగా పసికందుల విక్రయాలు వివరాలు వెల్లడి

అక్షరకలం నల్గొండ క్రైం

నల్గొండ జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపిన పసికందుల అక్రమ వ్యాపారాన్ని పోలీసులు గుట్టు రట్టు చేశారు. చిన్నారుల అక్రమ దత్తతపై ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో డీఎస్పీ శివరాం రెడ్డి నేతృత్వంలో వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు బృందాలు రంగంలోకి దిగి మెగా ఆపరేషన్ నిర్వహించి ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే 10 రోజుల ఆడబిడ్డ, 21 రోజుల బాబును సురక్షితంగా రెస్క్యూ చేసి శిశు గృహానికి తరలించారు. అక్రమ దత్తతలో పాల్గొన్న 7మంది నిందితులను, మధ్యవర్తిగా వ్యవహరించిన ఓ డాక్టర్ను అరెస్ట్ చేసిన పోలీసులు రూ. 20 వేల నగదు, 7 మొబైల్ ఫోన్లు, దత్తత ఒప్పంద పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. మొదటి కేసులో నిర్మల హాస్పిటల్లో ఆడబిడ్డను రూ. 2.3 లక్షలకు, రెండవ కేసులో గుర్రంపోడు మండలంలో పుట్టిన బాబును రూ. 4.5 లక్షలకు విక్రయించినట్టు బయటపడింది. విక్రయం జరిగిన వెంటనే పోలీసులు మెరుపు దాడులు జరిపి పసికందులను రక్షించారు. నిందితులందరికీ జ్యూడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివరాలను వెల్లడించి అనంతరం మాట్లాడారు. ఎక్కడైనా గ్రామాలలో గాని, వార్డులలో గాని, తండాలలో గాని ఆడపిల్లలను ఎవరైనా అమ్మడం, కొనడం, దత్తత తీసుకోవడం, అబార్షన్ చేయడం చట్టరీత్యా తీవ్ర నేరమని తెలిపారు. చిన్నారులను అక్రమంగా అమ్మటం, కొనడం కానీ చేస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు లేదా జిల్లా పోలీస్ కార్యాలయనికి లేదా ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందజేయాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కేసులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కేవలం 24 గంటల్లోనే డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఇద్దరు పసికందులను రక్షించి నేరస్తులను పట్టుకొనుటలో ప్రతిభ కనబరిచిన డి డబ్ల్యు ఓ కృష్ణవేణి, డీసీపీఓ గణేష్, నల్గొండ 2 టౌన్ సిఐ రాఘవ రావు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు వై. సైదులు, గోపాలరావు, సైదులు, సిబ్బంది రబ్బాని, షకీల్, కిరణ్, అంజి, ఫారుక్, సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి, సిబ్బందిని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చంద్ర పవార్ అభినందించారు.




# నవంబర్ 1న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ మహా ప్రదర్శన

న్యాయవ్యవస్థ, రాజ్యాంగం పరిరక్షణ కోసం నిరసన ర్యాలీ

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

అక్షరకలం నల్గొండ



భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయని, మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో దేశం తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారని, కేసులు పెట్టలేదని, న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదని, మానవ హక్కుల కమిషన్ మౌనంగా ఉందంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించడం లేదని, చట్టాలకు విలువ ఇవ్వటం లేదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువ నివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవింద్ నరేష్ మాదిగ, ఎంఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఉద్యోగ సంఘం నాయకులు మల్లేపాక వెంకన్న, సీనియర్ నాయకులు మేడి శంకర్ మాదిగ, కొమిరే స్వామి మాదిగ, కూరపాటి కమలమ్మ మాదిగ, పోలే యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 29 అక్షర కలం ప్రతినిధి:-

కేకే ఓసీపిలో నిర్వహించిన గేట్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు రాజారెడ్డి బుధవారం మాట్లాడుతూ.. ఎన్నికలు నిర్వహించిన కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని చివరకు సంవత్సరం కిందట క్లరికల్ కోసం ఇచ్చిన నోటిఫికేషన్కు పరీక్ష నిర్వహింప చేయడం ప్రతి నెల జరిగే




మెడికల్ బోర్డు ఆగిన మెడికల్ బోర్డు పెట్టించలేని స్థితిలో గుర్తింపు సంఘం ప్రాతినిధ్య సంఘాలు ఉండడం చాలా విచారించదగ్గ విషయం అన్నారు. రెండు సంవత్సరాల కాల పరిమితి ఉన్న కార్మికులను మెడికల్ కు అప్లై చేసుకోమని చెప్పి అప్లై చేసుకున్న కార్మికులకు వారి రిటైర్మెంట్ దగ్గరికి వస్తున్న మెడికల్ బోర్డుకు పిలవకుండా ఉండి డిపెండెంట్ ఉద్యోగాలు పోగొట్టడానికి యాజమాన్యం ప్రయత్నం చేస్తుంటే గెలిచిన సంఘాలు వత్తాసు పలికినట్లు అవుతుందని, మరోవైపు డ్యూటీ చేయని కార్మికులకు తూతూమంత్రంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి సమస్యలకు సరైన కారణాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఆలోచించకుండా పనిచేయలేదని అపవాదు మోపుతూ ఛార్జ్ షీట్లు ఇస్తూ యాజమాన్యం 150 కన్నా తక్కువ మస్టర్లు ఉన్నవారిని డిస్మిస్ చేయడానికి సర్క్యులర్ ఇవ్వడం సరికాదని అన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగే రెండు సంవత్సరాలు కాలపరిమితి ముగియడానికి వస్తున్న ఇప్పటివరకు గెలిచిన సంఘాల మేనిఫెస్టోలో ఉన్న మొదటి డిమాండ్లలో సొంతింటి కల మీద ఐటి మాఫీ, మారుపేర్ల వంటి సమస్యలను పరిష్కారానికి అతి గతి లేదని మళ్ళి జరిగే సింగరేణి ఎన్నికల్లో ఇవే హామీలు కార్మికులకు చెప్పేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. గెలిచిన కార్మిక సంఘాల పట్ల కార్మికుల్లో నమ్మకం కోల్పోక ముందే ఇప్పటికైనా ఒంటరిగా కాకుండా అన్ని యూనియన్ లను కలుపుకొని యాజమాన్యంపై పోరాటానికి పిలుపునిచ్చే పెద్దన్న పాత్ర పోషించాలని గెలిచిన సంఘాలకు సూచన చేశారు. ఇక స్థానికంగా చూసుకుంటే కేకే ఓసికి మున్సిపాలిటీ ప్రకారం ఇంటికిరాయి మొదటి స్ట్రక్చర్ మీటింగ్లో మాట్లాడి చెప్పిన నాయకులు రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటికి ఇంటికిరాయి ఇప్పించడంలో విఫలమవుతున్నారని, త్వరలో సింగరేణిలోని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు గెలిచిన సంఘాలు, యాజమాన్యంపై ఒత్తిడి తేవడానికి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిలుపుతో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. వెంకట స్వామి, అల్లి రాజేందర్ ఉపాధ్యక్షులు, వడ్లకొండ ఐలయ్య ఆర్గనైజర్, లింగాల రమేష్, ఓసి కార్మికులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బ్యాంకు ఖాతా వివరాలను సవరించుకోవాలి

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29:

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తమ విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్ సి కోడ్ వివరాలను సవరించుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి ప్రకటనలో తెలిపారు. ఎంటిఎఫ్ ప్రొసీడింగ్ లను జనరేట్ చేసి ట్రెజరీకి అప్ లోడ్ చేసినప్పుడు విద్యార్థుల ఈ- పాస్ బ్యాంక్ ఖాతా, ఐఎఫ్ఎస్ సి కోడ్ సరిగా లేదని చూపిస్తుందని, ఈ కారణంగా బిల్లులు ట్రెజరీకి అప్లోడ్ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్ సి కోడ్ తనిఖీ చేసుకోవాలని, సవరించేందుకు, ఎంటిఎఫ్ బిల్లులు జారీ చేయడానికి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్ - 5 లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పూర్తి వివరాలతో జాబితా తయారుచేసి ఆయా కళాశాలల కవరింగ్ లేఖలతో సమర్పించాలని తెలిపారు.

# అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్




అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29:

ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరం మాల కార్యక్రమం 2025 - 26 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమం 2025 -26 అమలుకు సంబంధించి జిల్లాలోని ఇతర శాఖలతో సమన్వయ సమావేశం బుధవారం జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ అధ్యక్షతన, వయోజన విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 31435 నిరక్షరాస్యులు, వారికి చదువు నేర్పించుటకు 3013 వాలంటీర్ టీచర్స్ ను గుర్తించి, ఉల్లాస్ ఆప్ లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి, ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓబి లకు, విఓఏ లకు గురువారం నుండి రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సిఆర్పి లచే శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని, శిక్షణ కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతి , డివైఎస్ఓ హనుమంత రెడ్డి , జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, డిఆర్డిఏ ఆఫీస్, డిపిఎం రామచందర్, ఎస్ఈఆర్పి నుండి వచ్చిన సిఆర్పి లు తిరుమల , అమీనా డిఆర్పి సుమన్ లు పాల్గొన్నారు.

# తుఫాన్లకు ముందే పేర్ల జాబితా సిద్ధం

మొంథా పేరును సూచించిన థాయిలాండ్

అమరావతి,

:మొంథా.. తుఫాను కారణంగా ఏపీ అతలాకుతలం అవుతోంది. ఇప్పటికే తీరం దాటిన తుఫాను క్రమంగా బలహీనపడుతోంది. తాజా తుఫానుకు థాయ్లాండ్ దేశం మొంథా అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో జనించే తుఫాన్లకు మొత్తం 13 దేశాలు పేర్లు పెడుతుంటాయి. ఇందుకోసం ముందస్తుగానే పేర్లతో కూడిన జాబితాను రెడీ చేశాయి. తుఫాన్లు, వాటి ప్రభావాలు, జరిగిన నష్టం తదితర విషయాలను పక్కాగా ముదింపు వేసి, సమాచారం సేకరించి పెట్టుకునేందుకు వీలుగా శాస్త్రవేత్తలు తుఫాన్లకు పేర్లు పెట్టే సంప్రదాయానికి తెరతీశారు. అయితే, తుఫాను తీవ్రతకు, దానికి పెట్టే పేరుకు ఎలాంటి సంబంధం ఉండదు. కేవలం వాటిని ఓ క్రమపద్ధతిలో గుర్తించి, అవసరమైన సమయాల్లో అలర్టులు జారీ చేసేందుకు వీలుగా పేర్లను కేటాయిస్తారు. తుఫాన్లకు పేర్లు నిర్ణయించే పక్రియను భారత వాతావరణ శాఖ పర్యవేక్షిస్తుంది. తుఫాన్లకు పెట్టాల్సిన పేర్లను ఆయా దేశాలు ముందుగానే నిర్ణయిస్తాయి. వీటితో కూడిన జాబితా ఎల్లప్పుడూ రెడీగానే ఉంటుంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్లాండ్.. ఇలా హిందూమహా సముద్ర ప్రాంతంలోని 13 దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. లిస్టులోని పేర్లను క్రమపద్ధతిలో తుఫాన్లకు కేటాయిస్తారు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో వాయుగుండం మొదలై గాలుల వేగం గంటకు 62 కిలోమీటర్లకు చేరినప్పుడు భారత వాతావరణ శాఖ.. జాబితాలోని తదుపరి పేరును ముందుగా అనుకున్న ప్రకారం కేటాయిస్తుంది. ఆ తరువాత వచ్చే తుఫానుకు లిస్టులోని తరువాతి పేరును ప్రకటిస్తారు. ఇక తుఫాన్ పేర్ల లిస్టు ప్రకారం, ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో (బంగాళాఖాతం, అరేబియా సముద్రం) భవిష్యత్తులో వచ్చే తుఫానుకు సెన్యార్ అని పేరు పెడతారు. ఈ పేరును యూఏఈ నిర్ణయించింది. ఒకసారి వాడిన పేరును మరోసారి వినియోగించరు. మొంథా తుఫాను బంగాళాఖాతంలో మొదలైంది. తొలుత అల్పపీడనంగా మొదలై, క్రమంగా బలం పుంజుకుని తీవ్ర తుఫానుగా మారింది. ఏపీ తీరంవైపు దూసుకొస్తుందని, 28న తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ ముందే ప్రకటించింది. ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రమాద తీవ్రతను బట్టి హెచ్చరికలను జారీ చేసింది.

# మేడారం మహా జాతరకు నిరంతర విద్యుత్ అందిస్తాం

## ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**అక్షర కలం తాడ్వాయి అక్టోబర్ 29**



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారాలమ్మ జరిగే మహా జాతరకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని అధికారులకు ఆదేశించారు . బుధవారం మేడారం విద్యుత్ పనులపై సమీక్షించి ములుగు జిల్లాలోని ములుగు డివిజన్, ఏటునాగారం డివిజన్ పరిధిలోని డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డిజైన్లు ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు , సబ్ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించినారు. ఈ సమీక్షా సమావేశం లో మాట్లాడుతూ కావలసిన సామాగ్రి, మ్యాన్ పవర్ అన్నిటిని సమకూర్చుకొని అందరు కూడా ఈ మహా జాతరను ఒక అదృష్టంగా భావించి, మెరుగైన , నాణ్యమైన సరఫరా అందించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించినారు. అదే విధంగా మేడారం మహా జాతర పనులను పస్రా సబ్ స్టేషన్ నుండి మొదలుకొని నార్లపూర్, కొత్తూరు, తాడ్వాయి, మేడారం న్యూ సబ్ స్టేషన్ మెయిన్ టెంపుల్ ఏరియా ఆర్టీసీ బస్టాండ్ ఏరియా చిలకలగుట్ట ఏరియా మరియు జంపన్న వాగు పరిసరాలను పరిశీలించి అవసరమైన సూచించారు.

# డబ్బులు పోగొట్టుకొని దొంగగా మారిన యువకుడు

## ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనానికి పాల్పడి పట్టివేత

## రూ.12 లక్షల విలువగల బంగారం,సొత్తు స్వాధీనం

**అక్షర కలం కరీంనగర్ క్రైం**



ఆన్‌లైన్ బెట్టింగులు ఆడి అప్పులపాలైన ఓ యువకుడు దొంగగా మారి చివరకు కటకటాల పాలయ్యాడు,ఈ సంఘటన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్,సిఐ నిరంజన్ రెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు, కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని రెవెన్యూ కాలనీకి చెందిన మహమ్మద్ ముస్తాక్ కోదాడ దగ్గరలోని మేళ్లచెరువు వద్ద బాయిలర్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు,ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్ డాష్ రమ్మీకి అలవాటుపడి అప్పులపాలయ్యాడు.అప్పులు తీర్చడానికి డబ్బుల కోసం తాళం వేసిన ఇళ్లను గమనించి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు,ఇటీవల ఫిబ్రవరి,జూన్ నెలలలో అదే రెవెన్యూ కాలనిలోని ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనం చేసి రూ.12 లక్షల విలువ గల బంగారాన్ని దోచుకున్నాడు,కేసు నమోదు చేసుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు దొంగతనాలపై దృష్టి పెట్టారు,బుధవారం పోలీసు తనిఖీల్లో మహమ్మద్ ముస్తాక్ ను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించటంతో విషయాలు బయటకు వచ్చాయి,నిందితుడి నుంచి 91 గ్రాముల బంగారం దాని విలువ సుమారు రూ.12 లక్షల విలువగల బంగారం, సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి తెలిపారు, నిందితున్ని పట్టుకోవడంలో కృషి చేసిన సీఐ ఏ.నిరంజన్ రెడ్డి,సిసిఎస్ సిఐ ప్రకాష్ గౌడ్,ఎస్సై లక్ష్మారెడ్డి,సిసిఎస్ హెచ్ సి ఎండి హసనోద్దీన్,పిసి ఎన్.శేఖర్,పిసి ఎండి ఖలీఫా, రూరల్ హెచ్సి శ్రీరాములు,పిసి సల్మాన్ లను సిపి గౌష్ ఆలం,ఏసిపి విజయ్ కుమార్ అభినందించి రివార్డులు అందజేశారు,

# శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై కూలిన బ్రిడ్జి

## ... వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలలో రాకపోకలు సాగించాలి..

## .... అచ్చంపేట డిఎస్పీ పల్లె శ్రీనివాసులు..

**అక్షర కలం అచ్చంపేట**




నాగర్‌కర్నూల్ జిల్లా, శ్రీశైలం-హైదరాబాద్‌ను కలిపే జాతీయ రహదారి ఎన్ హెచ్765 పై పెద్ద ప్రమాదం చోటుచేసుకుంది. ఉప్పునుంతల మండలం లత్తిపూర్ సమీపంలోని డిండి వాగుపై నిర్మించిన వంతెన (బ్రిడ్జ్) కూలిపోవడంతో రహదారి రాకపోకలను పోలీసులు పూర్తిగా నిలిపివేశారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహించడంతో ఈ వంతెన దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. హాజీపూర్ నుంచి డిండి వరకు ఉన్న వంతెనలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాలని డిఎస్పీ పల్లె శ్రీనివాసులు సూచించారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం:మాదిగ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ సామాజిక వర్గ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే... కాగా మందకృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జర్నలిస్టులు ఘనంగా మందకృష్ణ మాదిగను శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పానకాలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, ఎస్ డి యాదగిరి, మంద వెంకటేశ్వర్లు, పూర్ణ, ఉపేందర్, సాయి, హుస్సేన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా నదిలో గల్లంతైన పడవలు ,వలలు...

## ఏడాదిలోనే రెండుసార్లు గల్లంతు...

## ప్రభుత్వం వలలు కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలి....

## మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ..

**అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి ః**



నాగార్జునసాగర్ లో మొంథా తుఫాను ప్రభావం తో కృష్ణా నదిలో గల్లంతైన మత్స్యకారుల వలలు పడవలు,బుధవారం నాగార్జునసాగర్ మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మొంథా తుఫాను తీవ్రంగా కొనసాగుడంతో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కృష్ణమ్మ అలలు భారీగా ఎగిసపడడంతో మంగళవారం సాయంత్రం నుంచి కృష్ణ నదిలో చేపల వేటకు వెళ్లేందుకు వీలు కాకపోవడంతో బుధవారం సాయంత్రం నది ప్రాంతం వద్దకు వెళ్లి చూడగా నదిలో చేపల కోసం వేసిన వలలు అలాగే నది ఒడ్డున పెట్టిన వలలు పడవలు మర బోట్లు గల్లంతయినట్లు తెలిపారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో చేపల వేట చేస్తూ సుమారు రెండు వేల మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నామ న్నారు,ఈ ఏడాది లో ఆగస్టు నెలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు రావడంతో ఆ వరద తాకిడికి మత్స్యకారుల వలలు పడవలు కృష్ణా నదిలో గల్లంతయ్యాయి,మరల మంగళవారం సాయంత్రం వచ్చిన మొంథా తుఫాను కారణంగా మరోసారి భారీగా వలలు పడవలు అలల తాకిడికి గల్లంతయ్య అన్నారు,ఈ ఏడాదిలో రెండుసార్లు వలలు పడవలు గల్లంతు కావడంతో మరింత ఆందోళనకు గురయ్యామన్నారు,ఈ నేపథ్యంలో ప్రభుత్వం మత్స్యశాఖ అధికారులు స్పందించి నష్టపోయిన మత్స్యకారులకు వలలు పడవలు,అందించి మా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు,ప్రతి ఏడాది కృష్ణానదిలో అనేకమంది వలలు పడవలు కోల్పోతున్నాం,గత ఏడాదిలో మత్స్యకారుల సంగం ఇంజన్ బోటు నదిలో గల్లంతయింది,కానీ మత్స్యశాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎలాంటి స్పందన లేదు,కనీసం ఈసారైనా మా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి ఆయన అన్నారు,వలలు పడవలు కోల్పోయిన వారు,ముసలయ్య ,అప్పలరాజు,సత్యరావు,రాజు,నాగరాజు ,ద మసేను,రాజు,కాషరావు,ం ాజారావు,కొండ,శివ,శ్రీను, తదితరులు.

# మహిళపై దాడి చేసిన ఘటనలో ఆరుగురికి జైలు శిక్ష

**వలిగొండ అక్టోబర్ 29 అక్షరకలం**

:మహిళపై దాడి చేసిన ఘటనలో ఆరుగురికి ఏడాది జైలు శిక్షతో పాటు ఐదు వందల రూపాయలు జరిమానా విధిస్తూ రామన్నపేట అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎస్ శిరీష,బుధవారం తీర్పు చెప్పారు.ఎస్ఐ యుగంధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన మహిళపై 2019 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన కావటి మహేష్,కావటి నరేష్,కావటి శివ,ఎనుగుల ఉప్పలయ్య,జక్కుల రామకృష్ణ,కావటి సుదర్శన్ దాడి చేశారు.బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై పారుపల్లి శివనాగప్రసాద్ కేసు నమోదు చేశారు.వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో నిందితులపై పైవిధంగా శిక్ష విధించారు.ఈ కేసు విచారణలో ఏపీపీ పి. వెంకట అవినాష్ సమర్థంగా వాదించారు.సరైన సాక్షులను ప్రవేశపెట్టి ముద్దాయిలకు శిక్ష పడేలా సహకరించిన సీడీఓ, రామాచారి,కోర్టు కానిస్టేబుల్, వలిగొండ పోలీస్ సిబ్బందిని, అభినందించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసినది

## మూసి ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**వలిగొండ అక్టోబర్ 29 అక్షరకలం:**

తుపాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. హైదరాబాద్ తో పాటు శివారు ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షానికి మండల పరిధిలోని సంగెం సమీపంలో భీమలింగం మూసికి వరద పోటెత్తింది.దీంతో పాటు మూసి పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో మూసినదికి వరద పోటితడంతో ముసినది మహెరీగ్రరూపం దాల్చింది. మూసినది వద్ద లోలెవెల్ బ్రిడ్జ్ పై నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ తమ సిబ్బందితో భారీకెడ్లను ఏర్పాటు చేసి వాహనాలను దారి మళ్లించారు.మూసినదికి వరద పోటెత్తుతుందని,ముందే ఊహించిన అధికారులు మూసి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ భారీవర్షాల దృష్ట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు సూచించారు.దీంతో సంగెం, బొల్లేపల్లి,భువనగిరి, చౌటుప్పల్ మండలాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# నిజాంపేట్ బృందావన్ కాలనీ పార్కు స్థలానికి హైడ్రా ఫెన్సింగ్..!

## -సర్వేనెంబర్ 93లో రూ. 10 కోట్ల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా

## - హర్షం వ్యక్తం చేసిన బృందావన్ కాలనీవాసులు, ఆకుల సతీష్ టీం

**కుత్బుల్లాపూర్, అక్షరకలం, అక్టోబర్ 29:**

నిజాంపేట్ సర్వేనెంబర్ 93 పరిధిలోని బృందావన్ కాలనీ నందు గల సుమారు రూ. 10 కోట్ల విలువైన ప్రభుత్వ పార్కు స్థలానికి బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సీఐ నరేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఫెన్సింగ్ వేశారు. ఈ 20 గుంటల ప్రభుత్వ స్థలం పార్కుగా పేర్కొంటూ 2020లో అప్పటి కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేయకపోవడం వల్ల కబ్జాదారులు గత రెండు నెలల క్రితం పార్కు కబ్జాకు విఫలయత్నం చేసిన విషయం విధితమే. దీనిని కాలనీవాసులు, ఆకుల సతీష్ టీం అడ్డుకోవడం, హైడ్రాధికారుల ఒత్తిడి మేరకు ఫిర్యాదు ప్రకారం బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. రెండు నెలల్లో పార్కుకు సంబంధించి ఆర్డీవో, కలెక్టర్‌లను కలిసి ఆకుల సతీష్ టీం ఫిర్యాదు చేయగా డిఐ సర్వే పూర్తి చేసి పార్కు ప్రభుత్వ స్థలంగా గుర్తించి స్కెచ్ ప్లాన్ ఇవ్వడం జరిగింది. అందుకు సంబంధించిన అన్ని పత్రాలతో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి మెమోరండం ఇవ్వడంతో హైడ్రా కమిషనర్ హామీ ఇచ్చిన విధంగా బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉత్తర్వుల మేరకు సీఐ నరేష్ ఆధ్వర్యంలో పార్క్ స్థలానికి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ భూమి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు, సీఐ నరేష్‌కు, ఇతర అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ హర్షం వ్యక్తం చేసి అనంతరం మాట్లాడుతూ ఇప్పటికైనా ఈ పార్కును అభివృద్ధి చేయడానికి మున్సిపల్ కమిషనర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అరుణ్ రావు, చంద్రశేఖర్, కామేశ్వర్ రావు, మురళీధర్ రావు, సతీష్, శరత్ కుమార్, సుదీంద్ర వేర్మా, ఎస్. కామేశ్వర రావు, శైలజా, కుసుమ, స్వాతి, కృష్ణ కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# మత్తు పదార్థాల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## గల్లీలో బెల్ట్‌షాపులు పెరిగి మద్యం ఏరులై పారిపోతోంది

## మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న అఘయిత్యాలు

## ఐద్వా కేంద్ర నాయకురాలు పుణ్యవతి




**అక్షరకలం నల్గొండ**


మత్తు పదార్థాల నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఐద్వా కేంద్ర నాయకురాలు పుణ్యవతి విమర్శించారు. ప్రతి గల్లీలో బెల్ట్ షాపులు పెరిగి మద్యం ఏరులై పారుతోందని ఆరోపించారు. మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన చెందారు. ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్న సందర్భంగా బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవనంలో జరిగిన సెమినార్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మాదక ద్రవ్యాలు, మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని క్రమంగా దెబ్బతీస్తున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గల్లీలో మద్యం ఏరులై పారుతున్న తరుణంలో మంచినీళ్లు దొరకడం కష్టమవుతున్నా, మద్యం మాత్రం ఎక్కడైనా సులభంగా లభిస్తోందని పేర్కొన్నారు. కల్తీ మద్యం కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, డ్రగ్స్ నియంత్రణలో పోలీసులు, నిఘా సంస్థలు వైఫల్యం చెందాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే కాకుండా ఇతర దేశాల నుండి పెద్ద ఎత్తున అక్రమంగా మత్తు పదార్థాలు రవాణా అవుతున్నా, పాలకులు దాన్ని అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాలను సేవించే యువకులు, పురుషులు మహిళలపై అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, చిన్నారుల నుండి వృద్ధుల వరకు అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుక్తవయసులోనే వితంతువులుగా మారిన మహిళలు తమ పిల్లలను పోషించుకోలేక, అనేకమంది తప్పుడు మార్గాలకు వెళ్తున్న దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. సోషల్ మీడియాలో విచ్చలవిడిగా అశ్లీలత వ్యాప్తి చెందుతూ యువతను దారి తప్పిస్తోందని, వీటిని అరికట్టేందుకు సమాజం బలమైన ఉద్యమాలతో ముందుకు రావలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఐద్వా జాతీయ స్థాయిలో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని, ఇక గ్రామీణ స్థాయి వరకు ఈ ఉద్యమాలను విస్తరించి మహిళలను చైతన్యవంతులను చేసి, ఈ రుగ్మతలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, పాతూరి గోవర్ధన, ఎండి. సుల్తానా, మేకల వర్ణ, ఉమా, వెంకటమ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం .

## – కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి –అక్టోబర్ :29**

కోటకొండ గ్రామంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్,కన్వీనర్ మరియు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.. ఇట్టి సమావేశంలో పంచాయతీ కార్యదర్శి చాణుక్య రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకొని గ్రామంలో బాల్య వివాహాల నిషేధానికి, పిల్లలపైన అఘాయిత్యాలు మొదలైనవి జరగకుండా చూసుకోవలసినటువంటి బాధ్యత ఈ కమిటీ పైన ఉన్నది అని తెలియజేసినారు.. ఇట్టి బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్గా



ప్రత్యేక అధికారి, కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్, కమిటీ సభ్యులుగా పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్,మహిళా సంఘాల సభ్యురాలు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, యువజన సంఘాల నుంచి ఒకరు, మత పెద్దల నుంచి ఒకరు, ఎన్జీవో ల నుంచి ఒకరు, పిల్లల తల్లిదండ్రుల నుంచి ఒకరు, బాలల సంఘాల నుంచి ఒక బాలుడు,ఒక బాలికలను రొటేషన్ పద్ధతిలో ఎన్నుకుంటారు అని తెలియజేయడం జరిగింది.. ఇట్టి సమావేశంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభంజన్ రావు గారు, పురోహితులు పద్మనాభరావు గారు, మహిళా సంఘం సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

# మాతృ మరణాలను తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి -అక్టోబర్ - 29**




నారాయణపేట జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు అవసరమైన జాగ్రత్త చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన మాతృ మరణాల సమీక్షా సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని గుండు మల్, దామరగిద్ద, కోటకొండ, ధన్వాడ, నారాయణపేట అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సంభవించిన 8 మాతృ మరణాల గురించి ఆయా కేంద్రాల వైద్యాధికారులు క్లుప్తంగా వివరించారు. ఆయా మరణాలపై కలెక్టర్ వివరణ కోరారు. మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పై వైద్య అధికారులతో చర్చించారు. ఇక ముందు మాతృ మరణాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణీల ఆరోగ్యంపై ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం లు, వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇకపై ప్రతీ మూడు నెలలకు సమావేశం నిర్వహించాలని, కలెక్టర్ సూచించారు. అయితే ప్రసూతి మరణ నివేదిక అనేది ప్రసూతి మరణ సమీక్ష (ఎం డి ఆర్) నుండి వచ్చే గోప్య పత్రం, ఇది మరణం చుట్టూ ఉన్న పరిస్థితులను విశ్లేషిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ తెలిపారు. ఇది మరణానికి గల కారణాలను మరియు భవిష్యత్తులో ప్రసూతి మరణాలను నివారించడానికి నేర్చుకున్న పాఠాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందరం సమిష్టిగా, సమన్వయంతో పని చేసి జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా తగ్గించేందుకు కృషి చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ కే. మల్లికార్జున్, ఐ.ఎం.ఏ. జిల్లా చైర్మన్ డా. మల్లికార్జున్, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, పీవో ఎం హెచ్ ఎన్ డాక్టర్ సుధేష్ణ, డీ జీ వో హెచ్ ఓ డీ డాక్టర్ అమిత కుమారి,అనస్థటిస్ట్ డాక్టర్ తేజస్విని,%+%. ఎం పీ హెచ్ ఈ వో గోవిందరాజు, 108 కో-ఆర్డినేటర్ రాఘవేందర్, సూపర్ వైజర్ నర్మద, నర్సింగ్ అధికారిని, ఆయా పీ హెచ్ సీ ల వైద్యులు, ఏ ఎన్ ఎమ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా కొత్తా రామకృష్ణ , చెంచు సుబ్బారావు**

**అక్షర కలం /భద్రాచలం**



ఈ రోజు పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యర్యంలో స్థానిక ఆర్య వైశ్య సత్రం నందు జరిగిన సమావేశం లో పట్టణ ఆర్య వైశ్య సంఘం నకు కొత్త గా కమిటీని నియమించుకోవడం జరిగినది,అధ్యక్షులు గా కొత్తా రామకృష్ణ ,ప్రధాన కార్యదర్శి గా చెంచు సుబ్బారావు,కోశాధికారి గా యండూరి వీర భద్రం ని ఎన్నుకోవడం జరిగినది, అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ ఈ నవంబర్ పదహారువ తేదీన కార్తిక మాసం సందర్భం గా ఆర్య వైశ్య వన సమారాధన ఘనముగా నిర్వహిస్తాము అని తెలిపినారు, ఈ కార్యక్రమం లో యశోద రాంబాబు ,ప్రభాకర్ గుప్తా,కంభంపాటి సురేష్,యశోద నగేష్,భండారు కృష్ణయ్య, పద్మనాభుని వాసు,రేపాక రాంబాబు,మరియు ఆర్య వైశ్య సంఘం పెద్దలు,స భ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఇ ఓ. కి వినతిపత్రం...



**అక్షర కలం/భద్రాచలం**

నాలుగో వార్డ్ పరిధిలోని మేదర్ బజార్ గొల్ల బజార్ డాక్టర్ చంద్రప్రసాద్ వీధి తదితర ప్రాంతాలలో రోడ్లను మరమ్మతులు చేపట్టాలని నాలుగో వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ రోడ్లను తోవ్వేరని ఆ తర్వాత వాటిని మరమ్మతులు చేయటం మరిచారని ఆయన అన్నారు. నాలుగో వార్డు పరిధిలోని మూడు వీధిలలో రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ద్విచక్ర వాహనాలు సైతం తిరిగే అవకాశం లేకుండా పోతుందని ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ నిధుల నుండి వెంటనే రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలని లేని ఎడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం శాఖ కార్యదర్శి ఎస్ డి ఫిరోజ్, అభివృద్ధి కమిటీ సభ్యులు గంగాధర్ రావు, పి వి సత్యనారాయణ, మల్లేశ్వరరావు, వరబాబు,బిర్రు సుధాకర్, నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతం

**అక్షర కలం /భద్రాచలం**

రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (ఇరవై ఆరు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది) ఆధ్వర్యంలో, నూట నలభై ఒక్కటి, బి యన్ సి ఆర్ పి ఎఫ్ సహకారంతో మరియు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ భాగస్వామ్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఈరోజు విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో భద్రాచలం డివిజన్ మొత్తం నుండి వచ్చిన సుమారు మూడ్ మందికి పైగా పురుషులు మరియు మహిళలు పాల్గొని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం నూట నలభై ఒక్కటి బి యన్ సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్యాన్సర్ అవగాహన వాక్థాన్ నిర్వహించబడింది. ఈ వాక్థాన్‌లో సుమారు మూడు మంది రోటేరియన్లు, సి ఆర్ పి ఎఫ్ సిబ్బంది, హాస్పిటల్ టీమ్ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు.



# రవీంద్రభారతిలో సగర సంఘం ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం

### - హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**కుత్బుల్లాపూర్, అక్షరకలం, అక్టోబర్ 29**






కులాల వారీగా కాకుండా బీసీలుగా అందరూ కలిసి ఉండి ఉద్యమం చేసినప్పుడే రిజర్వేషన్లు సాధించుకున్న వాళ్ళం అవుతామని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. బుధవారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీతో పాటు రిటైర్డ్ ఐపిఎస్ మునిసిపల్లి రతన్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్‌లు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్ల శాతంలో ఎంతో తేడా ఉందని, తెలంగాణలో ఉన్న వెనుకబడిన తరగతుల జనాభా ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు జెండాలను, పార్టీలను పక్కన పెట్టి ఒకే ఎజెండాతో ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు. సగరుల జీవన స్థితి గతులను దృష్టిలో పెట్టుకొని బిసి-డి గ్రూప్ నుండి ఏ గ్రూప్ కు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ విషయంలో జరిగే ఉద్యమానికి తమ వంతు సహాయ సహకారాలు అందచేస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వెనుకబడిన తరగతులకు ఆత్మగౌరవ భవనాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ సగరులకు కోకాపేటలో ఇచ్చిన స్థలంలో సగర విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ నిర్మాణం చేయాలని వారు సూచించారు. ఈ నిర్మాణానికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. విద్యతోనే ఏదైనా సాధించగలం కాబట్టి చిన్నారులు విద్యలో ప్రతిభా వంతులుగా రాణించడం, ఇందుకు తల్లిదండ్రులు సహకరించడం గొప్ప విషయమన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మారుమూల గ్రామం నుండి హైదరాబాద్ వరకు విద్య, ఇతర రంగాల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 90 శాతానికి పైగా మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన సుమారు 270 మంది విద్యార్థులను సన్మానించి, ఆర్థిక ప్రోత్సాహం అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం నాయకులు ముత్యాల హరికిషన్ సగర, సత్యం సగర, మారుతి సగర, కుమారస్వామి సగర, ఆర్.బి.ఆంజనేయులు సగర, సతీష్ సగర, రవి సగం పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితే తప్ప.... కళ్లు తెరవరా!!

**అక్షర కలం, ఆమనగల్లు :**



దెబ్బతిన్న, శిథిలావస్థకు చేరిన విద్యుత్తు స్తంభాలను మార్చకపోవడంతో అవి ప్రమాదకరంగా నిలిచాయి. కడ్తాల మండలంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారి పక్కన విద్యుత్తు స్తంభం కడ్డీ సగం వరకు విరిగి ఏ క్షణం అయినా కింద పడే ప్రమాదం కనిపిస్తుంది. ఇది ఏ క్షణాన కూలుతుందోనని బాటసారులు, ద్విచక్ర వాహనదారులు, పాదరక్షకులు, యువకులు, కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. సమస్యను అధికారులు గుర్తించి కొత్త స్తంభాన్ని మార్చగలరని కాలనీ వాసులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# పత్తి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రికి విన్నపం

### – సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి

**అక్షర కలం , ఆమనగల్లు :**




మొంథా తుఫాన్ దాటికి పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రంగు మారిన పత్తి తో పాటు తడిసిన పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తలకొండపల్లి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి బుధవారం ఫోన్లో సమస్యను వివరించారు. తలకొండపల్లి మండలంలో 6500 ఎకరాలో పైగా పత్తి పంటను రైతులు సాగు చేశారని, పత్తి తీసే సమయంలో తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పూర్తిస్థాయిలో పత్తి దెబ్బతిందని ఆయన మంత్రితో ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన చెందుతున్న రైతులను ప్రభుత్వపరంగా ఆదుకొని ఉండాలని ఆయన మంత్రిని కోరినట్లు తెలిపారు.

# ఈ నెల 30 న విద్య సంస్థల బందు కు సహకరించండి , ఎస్ ఎఫ్ ఐ .

### – పవన్ కుమార్ ఎస్ ఎఫ్ ఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి.

**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి- అక్టోబర్ - 29.**

ఈ నెల 30 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్య సంస్థ ల బందు ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ అన్నారు బుధవారం రోజున మెడికల్ కాలేజ్ లో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రకాష గారికి బందు కు సహకరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే బంధు నోటీస్ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాల లు పీజీ కళాశాల లు ఇంజనీరింగ్ కళాశాల ల ను మరియు యూనివర్సిటీల ను బందు నిర్వహించడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరల నుండి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది అన్నారు విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు



పడుతున్నారు అన్నారు విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందాం అంటే విద్య సంస్థల యజమాన్యాలు ప్రభుత్వం చెల్లించవలసిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేస్తేనే ఇస్తామని అంటున్నారు అన్నారు దీని వలన విద్యార్థులు ఈ తెలంగాణ రాష్ట్రంలో చదువు ను కోల్పోయే పరిస్థితి ఉందన్నారు ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని నిరసిస్తూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బందు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ బందుకు అన్ని విద్య సంస్థల యాజమాన్యాలు మేధావులు పూర్తిగా సహకరించి విద్య సంస్థల బందు ను విజయవంతం చేయాలనీ ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో మద్దూరు మండల్ కమిటీ మెంబర్ వెంకటేష్ . విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఆదివాసి జిల్లా నేత “కురసం సత్యనారాయణ..

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల్లో మోంథా తుఫాన్ ప్రభావం అధికంగా ఉందని రెండు రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదివాసి జిల్లా నేత కురసం సత్యనారాయణ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా పై తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండటం వలన ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసినందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు 60 సంవత్సరాలు దాటిన వారు పిల్లలు ఏదైనా అత్యవసరమైన పని ఉంటే తప్ప బయటకు రావద్దని అన్నారు. వాతావరణ పరిస్థితుల వివరాలు అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో వరి ధాన్యం కోతకు వచ్చినప్పటికీ తుఫాన్ నిలిచేంతవరకు రైతులు కోతలు కోయవద్దన్నారు.రైతులు పత్తి, మక్కలు పంటలు వేయడం వలన తుఫాను వలన తీవ్రంగా నష్టపోతున్నారని అధికారులు పంట నష్టాలను అంచనా వేయాలని కురసం సత్యనారాయణ కోరారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... ఎస్సై వెంకటేష్

**అక్షర కలం , ఆమనగల్లు**




: వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ సూచించారు. ఆమనగల్లు మండల అన్ని గ్రామాల ప్రజలు వర్షాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. పురాతన ఇళ్ళలో ఉండే కుటుంబాలు అధికారుల సహాయంతో సురక్షిత స్థలాలకు వెళ్లాలని కోరారు. పాడుబడ్డ గోడల దగ్గర నిల్చో కూడదని, తడిసిన విద్యుత్ స్తంభాలు, మీటర్లు,స్విచ్ బోర్డులను తాక వద్దని తెలిపారు. ఏదైనా ప్రమాద ఘటన జరిగితే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నాట్కో కార్మికుల సమస్యల సామరస్య పరిష్కారం

**నాగార్జునసాగర్, అక్షర కలం అక్టోబర్, 29**

రెండు నెలలుగా నాగార్జునసాగర్ లోని నాట్కో ఫార్మా కంపెనీలో క్యాజువల్ లేబర్ గా పని చేస్తున్న కార్మికుల పలు విధాలుగా నిరసన వ్యక్తం చేస్తూ తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనలో భాగంగా బుధవారం నాడు సిపిఎం పార్టీ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అధ్యక్షతన ఫార్మా కంపెనీ యాజమాన్యం లక్ష్మీనారాయణ, వీరనారాయణ, రంజిత్, నారాయణలతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను సామరస్య వాతావరణంలో పరిష్కరించినట్లుగా సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. బుధవారం నాగార్జునసాగర్ లోని నాట్కో ఫార్మా యాజమాన్యంతో చర్చలు జరిపిన అనంతరం మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి లు మాట్లాడుతూ నాగార్జునసాగర్ కు చెందిన నాట్కో క్యాజువల్ కార్మికులు రెండు నెలలుగా తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.



సిఐటియు ఆధ్వర్యంలో ఇప్పటికే రెండు మూడు సార్లు నాట్కో ఫార్మా కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి చివరగా బుధవారం నాడు నాట్కో ఫార్మా యాజమాన్యంతో శాంతియుత వాతావరణంలో సామరస్యంగా క్యాజువల్ కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి ఒప్పందం కుదిరింది అన్నారు. పర్మినెంట్ ఉద్యోగుల తో పాటు క్యాజువల్ కార్మికులకు కూడా సెలవులు, బీమా, బోనస్, ఎడ్యుకేషనల్ అలవెన్స్, ఈ ఎస్ ఐ సౌకర్యాన్ని కోల్పోతున్న కార్మికులకు మెడికల్ క్లైమ్ వర్తింపు అయ్యే విధంగా బెనిఫిట్స్ ల తో పాటు సమ్మెలో పాల్గొన్న రెండు నెలల వేతనాలు కూడా చెల్లించి విధంగా యాజమాన్యం ఒప్పుకుందన్నారు. దీనితోపాటు ఫార్మా కంపెనీలలో అవసరం ఉన్న యూనిట్లలో భవిష్యత్తులో క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేసే అవకాశం కూడా ఉందన్నారు. వీరితోపాటు సిఐటియు జిల్లా నాయకులు ఎస్. కె బషీర్, నాట్కో ఫార్మా క్యాజువల్ కార్మిక నాయకులు జటావత్ అనిల్, పి అంజి, కత్తి శీను, రంగా తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తులో సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం

**లోతట్టు ప్రాంతంలో ఉండడం వల్లే రెసిడెన్షియల్ పాఠశాలలోకి నీళ్లు**

**బీసీ హాస్టల్ లోకి విద్యార్థులు, ఉపాధ్యాయుల తరలింపు**

**తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

అక్షరకలం నల్గొండ

మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.బుధవారం ఆమె భారీ వర్షాల నేపథ్యంలో దేవరకొండ డివిజన్లో పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించారు. దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంలో ఉన్న షెడ్యూల్డ్ తెగల బాలుర హాస్టల్లోకి వర్షపు నీరు చేరడం పట్ల విద్యార్థుల ఇబ్బందిని దృష్టిలో



ఉంచుకొని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మంగళవారం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తు ఉండడం కొమ్మే పల్లి ఎస్టి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు ప్రహరీ లేకపోవడం, లోతట్టు ప్రాంతంలో ఉండడం వంటి కారణాల వల్ల హాస్టల్లోకి నీరు ప్రవేశించిందని తెలిపారు. అయితే విద్యార్థులు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, పోలీస్ అధికారుల సహకారంతో విద్యార్థులను పక్కనే ఉన్న బీసీ హాస్టల్ లోకి తరలించామని చెప్పారు. ఎస్టి రెసిడెన్షియల్ పాఠశాలలోని 500 మంది విద్యార్థులను, 26 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అందరిని అక్కడికి తరలించినట్లు ఆమె వెల్లడించారు. కొమ్మపల్లి పాఠశాల లోతట్టు ప్రాంతంలో ఉండడం, డిండి వాగు పక్కనే ఉండడం వల్ల నిరంతర వర్షం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చిందని, భవిష్యత్తులో ఇలా కాకుండా శాశ్వత పరిష్కారాన్ని కనుగొంటామని ఆమె వెల్లడించారు. మొంథా తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా బుధవారం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లో లెవెల్ కాజ్ వేలు, పొంగి ప్రవహించే రోడ్లు, బ్రిడ్జిలపై, వాగులు, వంకలు దాటవద్దని కోరారు. అలాగే నీటి పరివాహక ప్రాంతాల్లోకి, చేపలు పట్టేందుకు,బట్టలు ఉతికేందుకు వెళ్లవద్దని, పశువులను పొలాలవైపు తీసుకు వెళ్లవద్దని ఆమె కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా కొమ్మేపల్లి లో ఉన్న ఎస్టి వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలోకి పోలాల నుండి నీరు రావడం వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలిగిందని, రెండు, మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నాయన్న హెచ్చరికల నేపథ్యంలో విద్యార్థులందరినీ అదనపు ఎస్పీ, సిఐ ల సహకారంతో వారి ఆధ్వర్యంలో ఫోర్స్ ఏర్పాటు చేసి విద్యార్థులందరిని సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం పర్శ తండా వద్ద వర్ష పరిస్థితిని పరిశీలించారు. వర్షపు నీరు ఉదృతంగా వచ్చి తాండా చెరువులో చేరడం, ఒకవేళ చెరువుకు గండి పడితే తక్షణమే చేపట్టాల్సిన చర్యలపై ఆమె అధికారులతో మాట్లాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి,తహసిల్దార్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, డేనియల్ తదితరులు ఉన్నారు.

# అంతులేని "నిర్లక్ష్యం".!

**లక్ష్యాన్ని చేరడంలో విఫలం**

**పెండింగ్ లోనే బకాయిలు**

**రైస్ మిల్లర్లపై దృష్టి సారించాల్సిందే**

**గడువుకు రెండు రోజులు మాత్రమే**

**గత ఖరీఫ్ నుండి రావలసిన 2900 మెట్రిక్ టన్నుల సీఎంఆర్**

**యాసంగికి సంబంధించి 150292 మెట్రిక్ టన్నులు పెండింగ్ లోనే**

**నవంబర్ 12 వరకు గడువు**

అక్షరకలం నల్గొండ

గత ఖరీఫ్ లో సేకరించిన వరి ధాన్యం నుంచి నల్గొండ జిల్లాలో రైస్ మిల్ యజమానులు సీఎంఆర్ బియ్యాన్ని ఇచ్చేందుకు ఈనెల 31 వరకు ప్రభుత్వం గడువు విధించింది. ఇంకా 2900 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించవలసి ఉంది. కాగా కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉంది. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో బియ్యాన్ని రైస్ మిల్లులు ఇవ్వలేదు. బియ్యాన్ని ఇవ్వని 89 రైస్ మిల్లులుఉన్నాయి. వారి నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఆశయానికి గండి పడుతుంది. అలాగే యాసంగి సీజన్ లో 408170 టన్నుల బియ్యాన్ని అందించాల్సి ఉండగా 257878 టన్నుల బియ్యాన్ని అందించారు. ఇంకా 150292 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ప్రభుత్వానికి నవంబర్ 12వ తేదీ వరకు అప్పగించవలసి ఉంది. అయినా రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం మాత్రం వీడడం లేదు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన ప్రభుత్వం విధించిన గడువులోగా ఇవ్వకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. గత ఖరీఫ్ సీజన్లోని 2900 మెట్రిక్ టన్నుల బియ్యానికి కేవలం ఈనెల 31 వరకు మాత్రమే గడువు ఉంది.





## తీవ్ర నిర్లక్ష్యం....

యాసంగి సీజన్ బియ్యాన్ని అప్పగించడానికి నవంబర్ 12వ తేదీ వరకు గడువు ఉంది. రైతుల ధాన్యం, ప్రభుత్వ డబ్బులతో రైస్ మిల్లర్లు తమ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. 124 రైస్ మిల్లులు ఉన్నప్పటికీ కేటాయించిన దాన్యం నుంచి తిరిగి 150292 మెట్రిక్ టన్నుల బియ్యని ఇంకా అందించలేదు. ఈ రైస్ మిల్లుల యాజమాన్యాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారనడానికి ఇదే సాక్ష్యంగా నిలుస్తున్నది.

## జిల్లా కలెక్టర్ హెచ్చరిస్తున్న...

నల్గొండ జిల్లాలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యం అంతులేనంతగా కన్పిస్తుంది. ఉన్నతాధికారులు ఎంత సమీక్ష నిర్వహించి సూచనలు చేసినా వాటిని పెడచెవిన పెడుతున్నారు. ప్రభుత్వానికి అందించాల్సిన వాటాను అందించడంలో అంతులేని నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని నెలలుగా మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సీఎంఆర్ బకాయిలు అలాగే ఉంటున్నాయి. మరో సీజన్ దగ్గరకు వస్తున్నా మొత్తం బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రైతులుకొనుగోలు కేంద్రాల ద్వార ధాన్యాన్ని మిల్లర్లకు అప్పగిస్తే తిరిగి ప్రభుత్వానికి అప్పగించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సైతం నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరో పణలు వినిపిస్తున్నాయి. ఓ వైపు జిల్లా కలెక్టర్ హెచ్చరిస్తున్నా అటు మిల్లర్లు, ఇటు అధికారుల్లో చలనం రావడం లేదు. ఇప్పటివరకు జిల్లా లో 63 శాతం మాత్రమే సీఎంఆర్ డెలివరీ కావటం గమనార్హం. ఇప్పటికే పలుమార్లు రైస్ మిల్లర్లు, అధికారులతో కలెక్టర్, అదనపు కలెక్టర్ సమావేశాలు నిర్వహించి హెచ్చరించారు. అయినా వారి ఆదేశాలను బేఖాతరు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన 2900 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ఇప్పటికీ పెండింగ్ లోనే ఉందంటే రైస్ మిల్లర్ల నిర్లక్ష్యం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రైస్ మిల్లర్ల దగ్గర నుంచి ప్రభుత్వానికి రావాల్సిన సీఎంఆర్ బకాయిలు ఇంకా మరో సీజన్ దగ్గరకు వస్తున్నా క్లియర్ కావడం లేదు.

## నూకల శాతం ఎక్కువే...

గత ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీఎంఆర్ లో 10 శాతం నుంచి 25 శాతం లోపల నూకలు ఉండాలనే నిబంధన ఉంది. అంతకుమించి నూకలు ఉంటే తిరిగి రైస్ మిల్లులకే బియ్యం వాపస్ చేయడం తో పాటు సదరు రైస్ మిల్లులపై చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం రైస్ మిల్లర్లకు సీఎంఆర్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గడువు ఇచ్చింది. అయినప్పటికీ రావాల్సిన సీఎంఆర్ మిల్లర్ల నుంచి రాలేదు. రైస్ మిల్లర్లు నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి అందజేసే సీఎంఆర్ లోనూ నూకల శాతమే ఎక్కువగా ఉంచి అందజేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో వాటిని తినే ప్రజలతో పాటు హాస్టల్లో, అంగన్వాడీ సెంటర్లకు సరఫరా చేసే బియ్యంలో నూకలు ఎక్కువగా ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తుంది. నిబంధనల ప్రకారం సీఎంఆర్ 10నుంచి 25శాతం లోపల ఉండాలనే ఆదేశాలు ఉన్నప్పటికీ కొంతమంది రైస్ మిల్లర్లు అవేమీ పట్టించుకోకుండా 30శాతం వరకు నూకలు మిక్స్ చేసి సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.అయితే ఇప్పటి వరకు 35 రైస్ మిల్లులు మాత్రమే తమ లక్ష్యాన్ని పూర్తి చేయగా మిగతా 89 రైస్ మిల్లులు లక్ష్యాన్ని నీరుగారుస్తున్నాయి. ఉన్నతాధికారులు రాష్ట్ర స్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకోకపోతే ఈ నిర్లక్ష్యం తొలగదు. నిర్లక్ష్యం వహిస్తున్న రైస్ మిల్లర్లపై కొరడా ఝులిపించాల్సిన అవసరం ఉంది.

## స్థలాభావం చేత ఆలస్యం...

గోపికృష్ణ (జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నల్గొండ) ఎఫ్సీఐ గోదాముల్లో స్థలాభావం చేత నల్గొండ జిల్లాలోని మిల్లర్లు తమ సామర్థ్యం మేరకు బియ్యాన్ని అందజేయలేకపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 48 శాతం సీఎంఆర్ డెలివరీ పూర్తి అవ్వగా నల్లగొండ జిల్లాలో 63 శాతం పూర్తయింది.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**..పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఎవరు కూడా చేపాల వేటాకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం కూడా ఇదే పరిస్థితులు వుండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం అందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. అదేవిదంగా ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వాజేడు మండలములోని చెరుకూరు గ్రామము నందు గల అంతర్ రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ప్రారంభించారు.

అక్షర కలం/ ప్రతినిధి

ములుగు జిల్లా కు అనుకొని ఉన్న ఛత్తీస్గఢ్ రాష్ట్రము నుండి వరి ధాన్యం మన జిల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దళారులు తెచ్చి మద్దతు ధర మరియు బోనస్ పొందకుండా మన రాష్ట్ర రైతులకు మాత్రమే లాభం చేకూరాలని అట్టి రాష్ట్రము నుండి వచ్చే ధాన్యం లారీలను జప్తు చేసి అట్టి దళారులపై చర్య తీసుకోవడం కోసం ఇట్టి తనిఖీ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.రాంపతి జిల్లా మేనేజర్, పౌర సరఫరాలు, షా ఫైజల్ హుస్సేనీ జిల్లా పౌరసరఫరాల అధికారి, తహసీల్దార్ మరియు డిప్యూటీ తహసీల్దార్, పాల్గొన్నారు.




# ఒకే పోస్ట్ మాస్టర్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలి.




అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్- 29.

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం యంనోనిపల్లి గ్రామంలో వృధ్యాప్య,వితంతు,వికలాంగుల పెన్షన్ లబ్దిదారులకు ఇద్దరు పోస్ట్ మ్యాన్ లా ద్వారా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది. ఇద్దరి ద్వారా పంపిణీ చేయడం వల్ల లబ్దిదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈయన ఒక రోజు ఆయన ఒక రోజు రావడం ద్వారా ప్రజలు పెన్షన్ కోసం వేచిచూడాలి. అలాగే మంచాల పైన ఉన్న వారికి కూడా వీళ్ళు ఇవ్వడం లేదు గ్రామ పంచాయితీ దగ్గరకే వచ్చి తీసుకోవాలని చెబుతున్నారు.లబ్దిదారుల కుటుంబ సభ్యులు ఆటోలల్లో తీసుకొని వెళ్లి ఇప్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున గ్రామ ప్రజల తరుపున ప్రభుతాన్ని, జిల్లా కలెక్టర్, ఎంపీడీఓ ను ప్రజలు వేడుకుంటున్నారు ,వెంటనే ఒకే పోస్టుమాస్టర్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలని ఈ రోజు పంచాయతీ గ్రామ కార్యదర్శి బాలస్వామి కి గ్రామ యువకులు వినతిపత్రం ఇచ్చి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భారతి సచిన్,బోయ నర్సిములు, కుర్మయ్య, హన్మంతు, శ్రీరాములు, బోయ కుర్మయ్య లు పాల్గొన్నారు.

# శబరిమల పాదయాత్రకు వెళ్లిన మరికల్ అయ్యప్ప భక్తులు

అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్ - 29.



మరికల్ : శబరిమలకు మరికల్ మండల కేంద్రం నుంచి కుసూరు రవికుమార్ అయ్యప్ప స్వామి ఆధ్వర్యంలో బుధవారం 8 మంది అయ్యప్ప స్వాములు మరికల్ నుంచి శబరిమలకు సుమారుగా 1160 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా కుసూరు రవికుమార్ అయ్యప్ప స్వామి మాట్లాడుతూ మరికల్ నుంచి శబరిమల కొండకు ఎనిమిదో సారి పాదయాత్రగా గురుస్వాముల ఆశీస్సులతో బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప స్వాములు కుసురు రవికుమార్, మోహన్, శ్రీరామ్, వెంకటేష్ మహేష్, శివ, మల్లేష్, ఎం.మహేష్ లను పలువురు అయ్యప్ప స్వాములు, భక్తులు సన్మానించి అయ్యప్ప స్వాములను సాగనంపారు. మరికల్ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది.

# ప్రాణాలు కాపాడిన పేట ఎస్సై వెంకటేశ్వర్లు.

**- అభినందించిన జిల్లా ఎస్పీ.**

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్ - 29.



వర్షాల కారణంగా కూలిన ఇంటి శిథిలాల కింద చిక్కుకున్న మహిళను ప్రాణాలతో రక్షించిన నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు. జిల్లా కేంద్రంలోని హజికన్పేటకు చెందిన చింతామణి (వయసు 45 సంవత్సరాలు) అనే మహిళ ఇల్లు తీవ్ర వర్షాల కారణంగా రాత్రి సుమారు 11 గంటల సమయంలో కూలిపోయింది. ఈ ఘటనలో చింతామణి శిధిలాల కింద చిక్కుకొని, కేవలం తల మాత్రమే బయటకు కనిపించింది. ఇట్టి విషయం తెలుసుకున్న స్థానిక యువకులు వెంటనే నారాయణపేట టౌన్ పోలీసులకు సమాచారం అందించగా, టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో ఎంతో కష్టపడి సుమారు అరగంటపాటు శ్రమించి చింతామణిని సురక్షితంగా బయటకు తీయడం జరిగింది. తదుపరి ఆమెను పోలీసు వాహనంలో నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. ప్రస్తుతం ఆమె ప్రాణాపాయం లేకుండా చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. వర్షాల సమయంలో పాత మరియు బలహీనమైన ఇళ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎటువంటి ప్రమాదం గమనించినా వెంటనే నారాయణపేట పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు సిబ్బందిని తక్షణ స్పందనతో మహిళ ప్రాణాలను కాపాడినందుకు అభినందించారు. ఎస్పీ ప్రజలకు సూచిస్తూ వర్షాకాలం సమయంలో మట్టి మిద్దె ఇండ్లలో లేదా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకూడదని, నిరంతరం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉండరాదని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

అక్షర కలం/ ప్రతినిధి

వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంగణం పనులు, పలుచోట్ల చేపట్టిన



రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గుత్తేదారులు సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలని, ఆయా పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని సూచించారు.

# నవంబర్ 1న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు...

ప్రముఖ ఇండస్ హాస్పిటల్స్ సౌజన్యంతో మరిన్ని ఉచిత వైద్య సేవలు...

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి -

సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



బి వి కే, సీపీఎం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 1న మొదటి శనివారం మంచికంటి హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీపీఎం ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, (బి వి కె) మేనేజర్ వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా ఫస్ట్ శనివారం మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు. ప్రముఖ హాస్పిటల్ ఇండస్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఈ నెల మెడికల్ క్యాంపులో ఉచితంగా వేల రూపాయలు విలువ చేసే డయాబెటిక్ కంటి నరం పరీక్షలు, మరియు కిడ్నీ సిరమ్ క్రియాటినైన్ పరీక్షలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. బిపి, షుగర్ , తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు.నగరంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ సి భారవి, డాక్టర్ రాజేష్ , డాక్టర్ జెట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి , డాక్టర్ జొన్నలగడ్డ వరుణ్ , డాక్టర్ డి దినేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ గుర్రం వినీల్ , డాక్టర్ పవన్, డాక్టర్ అభినయ్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# సన్న బియ్యం సరఫరా సజావుగా జరగాలి ...

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం లో ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

. పాయింట్ నుంచి రేషన్ షాపు లకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాలకు సంబంధించి బియ్యం పంపిణీ కి స్థానిక నర్తకి థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఏ పాయింట్ ను ముత్తగూడెం కు తరలించి, బుధవారం ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దేశభక్తిని పెంపొందించేందుకే సర్దార్ 150 యూనిట్ మార్చ్

ఎంపీ, రాజ్యసభ సభ్యులు కేసరి దేవ్ సిన్హ జ్వాల

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం

ఈనెల 31 నుండి నవంబర్ 25 వరకు విడతలవారీగా కార్యక్రమాలు

3రోజుల పాదయాత్రను జిల్లాస్థాయిలో నిర్వహించాలి

పాదయాత్ర 8 నుండి 10 కిలోమీటర్లు ఉండాలి

కనీసం 500 మంది యువత, విద్యార్థులు పాల్గొనాలి

అధికారులకు సూచించిన ఎంపీ...పోస్టర్ ఆవిష్కరణ

**అక్షరకలం నల్గొండ**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను దేశభక్తిని పెంపొందించేందుకుగాను, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్, ఎన్ఎస్ఎస్ సహకారంతో సర్దార్ 150 యూనిట్ మార్చ్ ను నిర్వహించనున్నట్లు ఎంపీ, రాజ్యసభ సభ సభ్యులు కేసరి దేవ్ సిన్హ జ్వాల తెలిపారు. సర్దార్ 150 యూనిటీ మార్చ్ కార్యక్రం అమలులో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జిగా నియమితులైన ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నల్గొండ, సూర్యాపేట జిల్లాల అధికారుల తో కలిసి మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. సర్దార్ 150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర, జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగా ఈనెల 31 నుండి నవంబర్ 25 వరకు జిల్లాలలో విడతలవారీగా కార్యక్రమాలను నిర్వహించడం









జరుగుతుందని, సర్దార్ 150 యూనిటీ మార్చ్ లో 3 రోజుల పాదయాత్రను జిల్లాస్థాయిలో నిర్వహించాలని, ప్రతి పాదయాత్ర 8 నుండి 10 కిలోమీటర్లు ఉండేలా చూడాలని, ఈ పాదయాత్రలో కనీసం 500 మంది యువత, విద్యార్థులు పాల్గొనేలా చూడాలని ఆయన అధికారులతో కోరారు. సర్దార్ 150 యూనిటీ మార్చ్ నిర్వహించడంలో భాగంగా జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అధికారులతో కోర్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో విశ్రాంత ఐఏఎస్ అధికారులు, జిల్లా యువజన సర్వీస్ల అధికారి, ఇతర అధికారులు, ప్రతినిధులతో కో-ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ విషయమై ప్రతివారం జాతీయ స్థాయి కోర్ కమిటీ సమీక్షలు నిర్వహిస్తున్నదని వెల్లడించారు. సర్దార్150 యూనిటీ మార్చ్ కార్యక్రమాలలో భాగంగా జిల్లా స్థాయిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితానికి సంబంధించి ప్రజలకు యువతకు తెలియజేయడం, వైద్య శిబిరాల నిర్వహణ, యోగ క్యాంపులు, ఎగ్జిబిషన్లు, వర్క్ షాప్ ల నిర్వహణ, కళాశాల, పాఠశాల విద్యార్థులకు డిబేట్, ఇతర కాంపిటీషన్ల నిర్వహణ, వీధి నాటకాలు, ప్రచారాలు, స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టాలని ఆయన తెలిపారు. ఇందుకుగాను ఆయా జిల్లాల వారీగా రూట్ మ్యాప్ ను రూపొందించాలన్నారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో నవంబర్ 12, 13 తేదీలలో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఇదే అంశంపై నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎంపీ, రాజ్యసభ సభ్యులు కేసరి దేవ్ సిన్హ జ్వాల, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో సర్దార్ 150 యూనిట్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అడిషనల్ ఎస్పీ రమేష్, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎండి అక్బర్ అలీ, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,మై భారత్ ప్రతినిధి కృష్ణ, సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని స్కూళ్లకు వంట పాత్రల పంపిణీ.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి - అక్టోబర్ - 29.**

మక్తల్ : మండలంలోని 49 పాఠశాలలకు వంట పాత్రలను బుధవారం మండల విద్యాకారి అనిల్ గౌడ్ మక్తల్ మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి అధ్వర్యంలో స్థానిక మక్తల్ ఎంఈఓ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజనానికి.వంట సామాగ్రిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మండలంలోని 8 హై స్కూల్ లకు.13 అప్పర్ ప్రైమరీ స్కూళ్లకు.29 ప్రైమరీ స్కూళ్లకు. విద్యార్థుల సంఖ్యను బట్టి వంట పాత్రలను అందజేయడం జరిగిందని ఎం ఈ ఓ అనిల్ గౌడ్ అన్నారు.



మండలంలో ఉన్న పలు పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం వండేందుకు సరైన పాత్రలు లేవని . వండిన పదార్థాలు వడ్డించేందుకు ఇతర వస్తువులు లేవని ఆ విషయాన్ని పాఠశాల హెడ్మాస్టర్లు తప ద్వారా జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా కొత్త వంట పాత్రలను ప్రభుత్వం పంపిణీ చేసిందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, కట్ట సురేష్, గణేష్, రాములు, చెన్నయ్య గౌడ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

# మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి....

## . జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్త కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమజ్జన ఘాట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేటీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు



చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరు వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం



అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులు

- విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ దాడి దుర్మార్గపుచర్య
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం
- దళితులు, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ
- విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో దిక్కు జరుగుతూనే ఉన్నాయి. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నాం. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగింది. ఆ సంఘటనతో దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారు. కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారు. ధర్మం ముసుగులో విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించినట్లే చట్టాలకు విలువైనట్లే కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశ భక్తులు ఎట్లా అవుతామని అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని





గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరన్నారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించారని ఐదుగురు జడ్జిల బృందం అర్ధగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని దళితులు అవమానాలు దాడులు, హత్యలు, జరిగినా న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు మానవ హక్కుల కమిషన్ రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ మా విశ్వాసాల పరంగా దాడి చేశాం దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాల్సిందే నని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకు అని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడ జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని కుల మత రాజకీయలతీతంగా ప్రతి ఒక్కరు కదులు రావాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు, గొల్లమండల ముత్తారావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కనకం జనార్ధన్, చింతిరాల నాగభూషణం, కొలికపోగు ప్రభు, సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, పార్షపు ఇనుక, పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న, లంజపల్లి భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, చిర్రా ఉపేందర్, స్వామి, చాగంటి నరసింహారావు, రాజు, నాగేశ్వరరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
APTELRNI No. 2009/27246

## రోడ్డుపై ప్రమాదం ట్రాఫిక్ను సరిచేసిన, మంత్రి వాకిటి శ్రీహరి.





**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి :అక్టోబర్ 29.**

మక్తల్: బుధవారం హైదరాబాద్ పి.వి. ఎక్స్‌ప్రెస్ ఫ్లైఓవర్ పై కారు ప్రమాదం జరిగి రహదారిపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దాన్ని స్వయంగా మంత్రి పర్యవేక్షించారు.ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళ్తున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆ ఘటనను గమనించి, కాన్వాయ్‌ను ఆపి గాయాలతో కారులో ఉన్నవారి పరిస్థితిని స్వయంగా సమీక్షించి సిబ్బందితో కలిసి ప్రమాదానికి గురైన కారును రహదారి పక్కకు తరలించి, ట్రాఫిక్ సజావు చేయడానికి మంత్రి వాటికి శ్రీహరి ట్రాఫిక్ ను సరిచేశారు. ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. మంత్రి పదవిలో ఉన్నా ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి, సేవా స్ఫూర్తిని మంత్రి చర్యలను మేచ్చుకున్నారు.

## కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్..



**అక్షర కలం/ వైరా:**




జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.కొనిజర్ల మండలం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో స్థానిక పోలీసులను (ఎన్ డి ఆర్ ఎఫ్) బృందలను అప్రమత్తం చేశారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతోనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి గంగుల కమలాకర్ తదితర ప్రముఖులు సీఇవో సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేత

**అక్షర కలం/ హైదరాబాద్:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సీ.సుదర్శన్ రెడ్డిని బుధవారం సాయంత్రం కలిసి వినతిపత్రం అందజేశారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి



జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీయమావళి ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,హామీలు గుమ్మరించి సినిమా వాళ్ల,అమాయకుల ఓట్లు దండుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారని వినతిపత్రం ద్వారా ప్రధానాధికారికి తెలిపారు.అధికార కాంగ్రెస్,ఆ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ నియమ, నిబంధనలను అతిక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ముందస్తు చర్యలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షరకలం**




సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం జిల్లాలో కురుస్తున్న వర్షాలపై ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాలు కురుస్తున్నందున నేడు జిల్లాలోని పాఠశాలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని, జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు.రోడ్లు, బ్రిడ్జిలు,కల్వర్టులపై నీరు ప్రవహిస్తే తాత్కాలికంగా వాహనాల రాకపోకలు మూసివేయడం జరిగిందని అన్నారు. నదులు, చెరువులు, కాలువల వద్ద ఇరిగేషన్ శాఖ అధికారులు, పోలీసు,రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పర్యవేక్షణ చేస్తూ ప్రజలను అటువైపు వెళ్ళకుండా చూడడం జరుగుతుందని తెలిపారు.ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ సిబ్బందితో ఉదయం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వారిని అప్రమత్తం చేయడం జరిగిందని గ్రామాలలో,పట్టణాలలో క్షేత్ర స్థాయి లో పర్యటించి శిదిలావస్థలో ఉన్న 3 ఇండ్లను గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని స్పష్టం చేసారు. మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు కార్య స్థానంలో ఉంటూ ఏలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వి సి ద్వారా తుఫాన్ లపై ముందస్తు జాగ్రత్తలపై సూచనలు చేసారని అదే రోజు సాయంత్రం అధికారులను ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అప్రమత్తం చేశామని మంగళ వారం అధికారులు అందరు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టాలు కప్పి ఉంచేలా ప్రజలను అప్రమత్తం చేసారని, రైతులు కూడా సహకరిస్తున్నారని తెలిపారు.జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల సహాయార్థం కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజల నుండి ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి తక్షణమే సహాయక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు సూర్యాపేట, కోదాడ,హుజూర్నగర్ లో మూడు అందుబాటులో ఉన్నాయని, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం అందుబాటులో ఉందని అత్యవసర సమయంలో వెంటనే స్పందించుటకు జిల్లా అధికార యంత్రాంగం సిద్దంగా ఉందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగొద్దు

**అధికారులు, సిబ్బంది వారి కార్యస్థానాల్లో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం**

**అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని విజ్ఞప్తి**

**లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**నోటీసులు జారీ చేసిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి**

**రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల బాధ్యత ఆర్సిఓల దే**

**కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**అక్షరకలం నల్గొండ**



మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది అందరూ వారి వారి కార్య స్థానాల్లో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం ఆమె మొంథా తుఫాన్ ప్రభావం పై జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు ఎవరు సాధ్యమైనంత వరకు ఇళ్లనుండి బయటకు రావద్దని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని చెప్పారు. రైతులు పొలం పనుల నిమిత్తం పోలాలకు వెళ్ళవద్దని, అలాగే పంట కోతలు చేయవద్దని, పొలాలకు వెళ్లిన సమయంలో వాన నీటిలో పాముకాటు గురయ్యే అవకాశం ఉందని, అలాగే పిడుగుపాటు,ఇతర ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. వీటన్నిటి నుండి సురక్షితంగా ఉండేందుకు ఇళ్లలో ఉండాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం వల్ల తడిసి పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో ఎవరు ఉండకుండా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అలాంటి ఇండ్లను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వర్షాల నేపధ్యంలో పాఠశాలలకు, అంగన్వాడీలకు సెలవు ప్రకటించడం జరిగిందని, అయినప్పటికీ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కడగకుండా సంబంధిత ఆర్సీవోలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా పాఠశాలల్లో పారిశుధ్య, ఆరోగ్య సమస్యలు, విద్యుత్ ప్రమాదాలు, ఇతర సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పశువులను పొలాల్లోకి వదల వద్దని, అలా వెళ్లడం వల్ల పిడుగుపాటుకు పశువులు చనిపోయే ఆస్కారం ఉందని తెలిపారు.వర్షాలనేపధ్యంలో ప్రజలు ప్రత్యేకించి యువత వాగులు, వంకలు, నదుల వద్దకు ఈత కొట్టేందుకు, బట్టలు ఉతికేందుకు, చేపలు పట్టేందుకు ఎవరు వెళ్ళవద్దని, అలాగే లోతట్టు కాజ్ వేలు, పొంగి ప్రవహించే బ్రిడ్జిలు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని ఆదేశించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని దాన్యం, పత్తి కోతలు చేయవద్దని రైతులను కోరారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం, పత్తి పంటలు తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా టార్పాలిన్లు కప్పి ఉంచాలని అన్నారు. ఎక్కడైనా రహదారులు దెబ్బ తిన్న, కోతకు గురైన, తెగిపోయిన, గుంతలు పడిన వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ఎక్కడైనా వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, వేలాడే వైర్లు ఉంటే సరిచేయాలని, ఎవరు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. దేవరకొండ డివిజన్లో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనందున ఈ ప్రాంతంలోని మారుమూల, గిరిజన తండాల ప్రజలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇక్కడి క్షేత్రస్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలో నే అందుబాటులో ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. మొంథ తుఫాన్ కారణంగా భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పని చేసే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయా శాఖల అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజలు వర్షానికి సంబంధించిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 18004251442 కు తెలియజేయాలని ఆమె కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, భారీ వర్షాల సందర్భంగా ఆయా శాఖల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.

## నేటి విద్య సంస్థల బందుకు సహకరించండి.. కర్రెం రవికుమార్

**ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో వీసీకి వినతి**

**అక్షరకలం నల్గొండ**



ఈ నెల 30 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్య సంస్థ ల బందు ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కార్యదర్శి కర్రెం రవికుమార్ అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ లోనీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కు బందు కు సహకరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే బంధు నోటీస్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాల ల ను, యూనివర్సిటీల బందు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడు సంవత్సరల నుండి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ను ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది ఆరోపించారు. విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రీయంబర్స్ మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందాం అంటే విద్య సంస్థల యజమాన్యాలు ప్రభుత్వం చెల్లించవలసిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేస్తేనే ఇస్తామని అంటున్నారని, దీని వలన విద్యార్థులు చదువు కు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బందుకు అన్ని విద్య సంస్థల యాజమాన్యాలు, మేధావులు, పూర్తిగా సహకరించి విద్య సంస్థల బందు ను విజయవంతం చేయాలనీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎం జి యు నాయకులు అభినయ్, నాగరాజు, దేవేందర్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955